WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం, జూలై 4, 2025 | సంపుటి - 21 | పేజీలు -12 + 8 | సంచిక 289 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

దుండగుల కాల్పుల్లో నలగురు హతం



TV3 CHANNEL

**న్యూయార్క్:** అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం రేగింది. బుధవారం చికాగోలోని రివర్ నార్త్ ప్రాంతంలోగల ఆర్టిస్ లాంజ్ అనే నైట్ క్లబ్ వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు

## బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు

**వృథా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం**



- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృథా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృథా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

**కుప్పం, (నినాదం):** తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఏపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృథ్యాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నామని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టులని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో ▸▸వివరాలు 10లో

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

- జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఇప్పటికే ఉంది
- హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయనగరం, (నినాదం):** జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం దారుణమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడి యాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్ర లింకులు బయటపడటానికి

## బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

43 మంది గల్లంతయినట్లు వెల్లడి



ఇండోనేసియాలోని బాలి సమీపంలో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మతి చెందగా.. 43 మంది గల్లంతయ్యారు. 20 మందిని సహాయక సిబ్బంది రక్షించారు. ప్రమాద సమయంలో అందులో 65 మంది ఉన్నట్లు గుర్తించారు.

## ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

- పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఐఇడి స్వాధీనం
- ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా
- కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడి



## వారసుడి ఎంపిక అంతా దలైలామా ఇష్టమే

అందులో ఎవరి జోక్యం కూడా సహించం

చైనా ప్రకటనకు కేంద్రమంత్రి జవాబు



టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది.

## ఇవిఎంలపై అనుమానాలు ఉన్నాయి

- 2024 ఎన్నికలపై అనుమానాలు నివృత్తి చేయండి
- వచ్చే ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించండి
- ఇసిని కలిసి అనుమానాలు వెల్లడించిన వైకాపా నేతలు



**అమరావతి (నినాదం):** 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘంను వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఎన్నికల నిర్వహణపై ఈసీ పునరాలోచించాలన్నారు. సాయంత్రం 6 తర్వాత ఏపీలోని ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగిందని, నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయన్నారు. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై ఈసీని విచారణ అడిగాం అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. ఈవీఎంలపై అనుమానాలను వ్యక్తం చేస్తూ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలు ఈసీని కలిశారు. ఈసీ సమావేశం అనంతరం ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలి. 10

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



- త్వరలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నాం
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

**నెల్లూరు, (నినాదం):** రాజకీయాలు, కులమతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నెల్లూరు జిల్లాలోని చేజర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సూపర్ 6 హామీలను వరుసగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని వెల్లడిరచారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. ఏపీలో త్వరలో 80వేల కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. 10

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

**అండగా ఉంటామని హామీ**

**అమరావతి (నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని



## చేపల వేటలో విషాదం

యువకుడిని లాక్కెళ్లిన భారీ చేప



## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



## 875 అడుగులకు చేరిన శ్రీశైలం జలాశయం నీటిమట్టం



## అసమర్థ ప్రభుత్వం

- నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం
- వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం
- మండిపడ్డ బిజెపి ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిరదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా



## పైరసీపై కఠిన చర్యలు



- ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు

**హైదరాబాద్, (నినాదం):** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో ▸▸వివరాలు 10

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE R.R.ISTRICT :: AT :: L.B.NAGAR**
**I.A.No. 775 of 2025**
in
**O.S.No. 582 of 2017**

Between:-
P.Narsing Rao & others .. Plaintiff
AND
REajender Kumar Agarwal & another .. Defendants

To
1. Badri Prasad S/o Kailash Chand Agarwal, Aged about 73 years, Occ: Busienss, R/o H.No.21-7-794, Opposite to High Court, Hyderabad,
2. Smt.Rita Agarwal W/o late Rajendra Kumar Agarwal, Aged 54 years, Occ : Housewife, R/o H.No.88, Ambience Fort Colony, Attapur, Rajendranagar Mandal, R.R.District,
3. Smt.Sonali Agarwal W/o Siddarth Jain, Aged about 29 years, Occ : Housewife, R/o Plot No.31, Mohini Kunj, Paigah Colony, Rasoolpura, Begumpet, Hyderabad,
4. Anish Agarwal S/o late Rajendra Kumar Agarwal, Aged about 25 years, Occ : Business, R/o H.No.88, Ambience Fort Colony, Attapur, Rajendranagar Mandal, R.R.District,

Please take notice that the above named Plaintiffs filed the above O.S. for declaration and recovery of possession and to declare the registerede document bearing No.6479 of 1987, Dated 20-8-1987 as null and void in respect of suit schedule property against all of you and another and the matter is posted to 14-07-2025 for appearance, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 14-07-2025 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by all of you, failing which the matter will be decided by setting you ex-parte.

// By order of the Court //
**S. KANTHA REDDY,** Advocate
H.No.6-3-71, Shivarampally, Rajendranagar Mandal, R.R.Dist.
Cell: 9392435888



**IN THE COURT OF THE HONBLE PRL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT ECIL, KUSHAIGUDA**
**OS No 404 of 2025**

**Between:**
1. K. Lalitha W/o Late K. Uma Maheswara Raoaged about 67 years Occ: R/o Flat No 7 Plot No 30, Sandya Palace,Venkateswar Nagar, New Bethel Church, Malkajgiri, - 500 062 Aadhar Card No 6841 6483 0567
2. Kalepu Praveen S/o Late K. Uma Maheswara Raoaged about 47 years Occ: Private EmployeeR/o Flat No 7 Plot No 30, Sandya Palace,Venkateswar Nagar, New Bethel Church, Malkajgiri, - 500 062 Aadhar Card No 6359 0805 2041 Presently Residing 15 Parkside Gardens, Wollaton, Nottingham, NG8 2PP.
3. KVV Sirisha @ Kalepu Veera Valli Sirisha D/o Late K. Uma Maheswara Rao aged about 47 years Occ: Private Employee R/o Flat No 7 Plot No 30, Sandya Palace, Venkateswar Nagar, New Bethel Church, Malkajgiri, -500 062 Aadhar Card No 5159 0840 4475 Presently Residing The Garedens Jasmin Street 110 S32 Jebel Ali (IBN Battula Mall) Dubai, United Arab Emirates

Plaintiff No 1 representing On behalf of Plaintiffs No. 2 & 3 being a Natural Mother Smt K Lalitha - GPA Holder W/o Late K. Uma Maheswara Rao, aged about 67 years Occ:R/o Flat No 7 Plot No 30, Sandya Palace, Venkateswar Nagar, New Bethel Church, Malkajgiri, -500 062 Aadhar Card No 6841 6483 0567 ...... Plaintiffs

And
1. The Tahsildhar / Mandal Revenue Officer, Malkajagiri Mandal,Medchal Malkajgiri District Telangana
2. All Concern........ Defendant No 1&2

To
All Concern
Please take notice that the above named Plaintiffs are filed the above suit for declaration to declare as legal heirs of deceased K Uma Maheshwara Rao and the matter is posted on 29.07.2025 for your appearance and counter, if any. Hence if any person/s are having any objections/claims of whatsoever they may appear before this court on 29.07.2025 at 10.30 am. Either in person or through an advocate, duly instructed by the person having objection. Failing which the matter will be decided on merits in exparte.

//By Order of the Court// Sd/-
**A.Vikram Kumar** - Advocate
Office Address: 1-7-206/2B, Flat No 2FB, Second Floor, SS Enclave, Opp: ECIL X Road Bus Stop,
ECIL, Hyderabad - 500 062.
Mobile 93473 59418.


## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన డిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ



**జవహర్ నగర్ జులై 3 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం ఘనంగా జరిగాయి. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లోని శంకర్ గౌడ్ స్వగృహంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో శంకర్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృదుస్వభావి అనుభవజ్ఞుడు జవహర్ నగర్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు డి ఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగడం ఆనందంగా ఉందని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శంకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో జీవించాలని అతని సేవలు జవహర్ నగర్ ప్రజలకు ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్ల పద్మారావు, దండిగే యార్ జేపీసీ వైస్ చైర్మన్ సమ్మిరెడ్డి, నర్సింగరావు, శ్రీనివాస్ ,మల్లేష్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మండల ప్రత్యేక అధికారి డీఆర్‌డీఓ శ్రీనివాస్



**భీమదేవరపల్లి జూలై 3 (నినాదం న్యూస్):** వర్షాకాలం ప్రారంభమయిన సందర్భంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని భీమదేవరపల్లి మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధులు, పారిశుధ్యంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు. భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ పక్కాగా డ్రై డే లను, మంగళవారం,శుక్రవారం క్రమ తప్పకుండా నిర్వహించాలని, మహిళలు పారిశుధ్య కార్యక్రమాలలో భాగస్వాములను చేసి వారి ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా,పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ అనిల్, ఎంపీడీవో వీరేశం, ఎంపీ ఓ నాగరాజు, ఎంఈఓ సునీత రాణి, వంగర మెడికల్ ఆఫీసర్ రెహమాన్, ఏపీఎం దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం యూ నియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్ సేవలను వినియోగించు కోవాలని బ్యాంకు అధికారులు విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భం గా బ్యాంకు అధికారులు విద్యార్థులకు పిఎంజెజెబివై, పిఎంఎస్బివై,ఏపీవై, పిఎంజెడివై ల పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆన్లైన్ అప్ లోన్స్ , బెట్టింగ్ వలలో పడి జీవితం ఇబ్బందిలో పడకుండా చూసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు , యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ డి.దొరస్వామి నాయక్, గ్రామ్ తరంగ్ ఏరియా మేనేజర్ కిరణ్, బిజినెస్ కరస్పాండెంట్ సమ్మెట అచ్యుత్ ఈర్ల రమేష్ పాల్గొన్నారు.


**Altum® Credo Home Finance**
**ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయము : ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్ఫినియా, వాక్‌దేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా)

**డిమాండ్ నోటీస్**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద **ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** తరఫున ఈ క్రింది సంతకముదారు అధీకృత అధికారిగా ఉన్నారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, చట్టములోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి రుణగ్రహీత(లు) ("సదరు రుణగ్రహీత(లు)")లకు డిమాండ్ నోటీసు జారీ చేసి సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించమని కోరుతూ క్రింద తెలిపినట్లు జారీ చేసినారు. ఇందుకు సంబంధించి ఈ నోటీసు ద్వారా మరొకసారి తెలియజేయడమేమనగా సదరు రుణగ్రహీత(లు)ల ద్వారా అమలు పరచిన ఇతర డాక్యుమెంట్లు/వ్రాత పూర్వకములు, ఏవైన ఉంటే రుణ ఒప్పందము క్రింద నేటి వరకు చెల్లింపు మరియు/లేదా రుణం తీరే వరకు క్రింద తెలిపిన తేది(లు)ల నుండి డిమాండ్ నోటీసు(లు)లలో వివరముగా తెలిపినట్లు బకాయి మొత్తములను తదుపరి వడ్డీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి అరవై రోజులలోగా **ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)**కు తిరిగి చెల్లించవలసిందిగా మరొకసారి కోరడమైనది. సదరు రుణగ్రహీత(లు)ల ద్వారా **ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)**కు క్రింద తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా రుణ మొత్తం తిరిగి చెల్లించుటకుగాను సెక్యూరిటీగా పెట్టినారు.

| రుణగ్రహీత(లు)/ (సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల పేరు మరియు రుణ ఖాతా నెం. |
|---|
| 1) చోపడియా కమల (దరఖాస్తుదారు), 2) మంగళ్ సింగ్ (సహ-దరఖాస్తుదారు) LAN- S142202000118 |
| **డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేదీతో బకాయి మొత్తం** |
| 10-06-2025/ రూ.6,26,921/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఒక్కటి మాత్రమే) ఎన్‌పిఎ : 29-05-2025 |
| **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) :** |
| తెలంగాణ రాష్ట్రం, కామారెడ్డి జిల్లా, గాంధారి మండలం, దుర్గం గ్రామ శివారు, బీర్‌మల్ తండ వద్ద గల బీర్‌మల్ తండ గ్రామపంచాయతీ పరిధిలో 567.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి ఆర్‌సిసి రూఫ్ గల ఇల్లు మరియు 277.77 చ.గ.ల విస్తీర్ణం (232.24 చ.మీ.లకు సమానమైన) మొత్తం విస్తీర్ణం గల, అసెస్‌మెంట్ నెం.556 ప్రకారం గ్రామపంచాయతీ ఆస్తి నెం.(3-3) గల ఖాళీ స్థలంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు : తూర్పు:** బుషి సన్ను యొక్క టిన్ షెడ్, **పడమర:** వెంకట్రావు యొక్క ఇల్లు, **ఉత్తరం:** రుహిదాస్ యొక్క భూమి, **దక్షిణం:** జి.పి. రోడ్. |

ప్రదేశము: కామారెడ్డి, తెలంగాణ. సం/-
తేది: 04.07.2025 అధీకృత అధికారి
ఆల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)



बैंक ऑफ़ इंडिया **BOI** Bank of India
**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పి.బి. నెం.134, 5-8-659, అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ, టెల్ నెం: 040-23203478, 23204117, ఇమెయిల్: HYDmain.telangana@bankofindia.co.in

**డిమాండ్ నోటీసు**

దిగువ వారికి, 1. శ్రీ భాస్కర్ వొరుగంటి 2. శ్రీమతి వినీల వొరుగంటి 1 & 2 ఇరువురి నివాసం: 1-139, 3వ వార్డ, బీబీనగర్, గూడూరు, నల్గొండ తెలంగాణ-508126, ఫోన్ నెం. +91 8328052698 మరియు ప్లాట్ నెం.13, జి. ఫ్లోర్, జ్యోతి నగర్ కాలనీ, బోడుప్పల్, తెలంగాణ-500092.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని **రూ.1,23,00,000.00** మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావం | మంజూరైన పరిమితి | బకాయిలు |
|---|---|---|
| గృహ రుణం (860075110000514) | రూ.1,23,00,000.00 | రూ. 1,23,84,960.34 + 10.05.2025 నుండి నెలవారి వాయిదాలతో చక్రవడ్డీ 7.60% సాలుకు తదుపరి వడ్డీ మరియు బ్యాంకు భరించిన వ్యయాలు, చార్జీలు, ఖర్చులు మొదలగునవి. |
| మొత్తం | రూ.1,23,00,000.00 | |

**2.** బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ క్రింద ఎన్‌ఎఫ్‌సి నగర్ గ్రామంలో గల గ్రౌండ్ ఫ్లోర్‌లో 1320 చ.అ.లు, మొదటి అంతస్తులో 1320 చ.అ.లు, 2వ అంతస్తులో 1320 చ.అ.లు పెంట్ హౌస్-3వ అంతస్తులో 200 చ.అ.లు మొత్తం 4160 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగి 228 చ.గ.లు లేదా 190.6 చ.మీ.ల విస్తీర్ణం హుడా ద్వారా మంజూరైన "ఎన్‌ఎఫ్‌సి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ" లే అవుట్ ప్లాన్‌లో సర్వే నెం.237 లో ప్లాట్ నెం.12 భాగం (పిటిఐఎన్/ అస్సెస్‌మెంట్ నెం.1229300245)పై నివాస ఇం.నెం.12-బి2-12 భాగం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 9 మీ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.లు 9 & 10, **ఉత్తరం:** ప్లాట్ నెం.12 భాగం, **దక్షిణం:** పొరుగువారి భూమి.

**3.** సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాలను అనుసరించి **08.06.2025** నుండి వర్తింపుతో మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.

**4.** పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు **రూ. 1,23,84,960.34** + 10.05.2025 నుండి నెలవారి వాయిదాల వడ్డీతో చక్రవడ్డీ సాలుకు 7.60% వంతున తదుపరి వడ్డీ మరియు మీరు తిరిగి చెల్లిచేంతవరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.

**5.** బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.

**6.** పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.

**7.** సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.

**8.** పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

**9.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.

**10.** బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 10.06.2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్



**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate
**స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్
ఇ-మెయిల్: cb7618@canarabank.com

**Ref: 7619-NAOLIN-REDEMPTION NOTICE-2025** తేది: 01.07.2025

**విడిపించుకొనుటకు నోటీసు**

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు: మెస్సర్స్ **Naolin** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), ఇం.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. శ్రీ ప్రభాకర్ రెడ్డి నల్లపు (హామీదారు), 2-2-18/19, ఫ్లాట్ నెం. 102, సాయి అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్, డి డి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013, తెలంగాణ. కుమారి శైలజ నల్లపు (హామీదారు), 2-2-18/19, ఫ్లాట్ నెం. 102, సాయి అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్, డి డి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013, తెలంగాణ. మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హామీదారు), ఇం.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక నుండి "చట్టం"గా పిలువబడుతుంది) లోని సెక్షన్ 13(8) కింద విమోచన హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారిగా నియమించబడిన ఈ క్రింది సంతకముదారు SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవుబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీచేయడమైనది.

మీ అందరికీ తెలిసినట్లుగా, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజిగూడ, హైదరాబాద్ మరియు ఇతర కన్సార్టియం రుణదాతల అధీకృత అధికారి/లు చట్టంలోని సెక్షన్ 13(2) కింద, రుణగ్రహీత/సంస్థ మెస్సర్స్ **Naolin** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులకు (పైన పేర్కొన్న పేర్లు) డిమాండ్ నోటీసులు జారీ చేశారు,

| క్ర.సం. | బ్యాంకు పేరు | సెక్షన్ 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిలు | డిమాండ్ నోటీసు |
|---|---|---|---|
| 01 | కెనరా బ్యాంక్ (లీడర్) | 84,58,13,044.31 | 24.05.2023 |
| 02 | యూకో బ్యాంక్ | 37,11,91,360.14 | 28.07.2023 |
| 03 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 35,38,26,880.53 | 07.08.2023 |
| 04 | ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ | 33,81,34,555.00 | 14.12.2023 |
| 05 | కర్ణాటక బ్యాంక్ | 8,38,69,216.69 | 15.12.2023 |
| | మొత్తం | 199,28,35,056.67 | |

నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రూ. 199,28,35,056.67 (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని చెల్లించాలని డిమాండ్ చేయడమైనది.

పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు పూచీదారు (పైన పేర్కొన్న పేర్లు) చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అధీకృత అధికారి 27.02.2024 క 28.02.2024 నాడు స్వాధీన నోటీసులో వివరించిన తనఖా ఆస్తులను లాంఛప్రాయముగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, సదరు లాంఛప్రాయముగా/భౌతిక స్వాధీనతా నోటీసును 03.03.2024 నాడు మనతెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఆంగ్లం) వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది.

SARFAESI చట్టం, 2002లోని నిబంధనలకు అనుగుణంగా, SARFAESI నియమాలు, 8(6)తో పాటు, మీ అందరికీ, తనఖా రుణదాత స్వాధీనంలో ఉన్న తనఖా ఆస్తులను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు 21.05.2023 నాటికి రూ. 199,28,35,056.67 (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించడం ద్వారా మీ ఆస్తులను తిరిగి పొందడానికి చివరి యనొచే తుది అవకాశంగా ఇవ్వబడుతోంది.

లేని పక్షంలో, క్రింద పేర్కొన్న విధానాలలో ఒకదాన్ని పేర్కొంటూ తనఖా ఆస్తులను విక్రయించడానికి వార్తాపత్రికలలో విక్రయ నోటీసు ప్రచురించబడుతుంది.
i. ఇలాంటి తనఖా ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఆస్తులను కొనుగోలు చేయడంలో ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లను పొందడం ద్వారా లేదా
ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్‌తో సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందేందుకు అర్హులు, లేకపోతే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని తిరిగి పొందే మీ హక్కు రద్దవుతుంది. ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.

**(సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు)**

1. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం॥), పెద్దకందుకూరు గ్రా॥ వద్ద సర్వే నెంలు. 270/ఎ, 270బి/1, 270/డి లలో 6352.5 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి యొక్క ఖాళీ ప్లాటు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. శైలజ కు చెందిన భూమి, దక్షిణం: ముద్దసాని జ్యోతి యొక్క భూమి, తూర్పు: సర్వే నెం. 270లోని భూమి, పడమర: నేషనల్ హైవే నెం. 202 రోడ్డు (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి)
2. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం॥), పెద్దకందుకూరు గ్రా॥ వద్ద సర్వే నెంలు. 270/ఎఫ్ లో 1936 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి యొక్క ఖాళీ ప్లాటు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: సహోదర్ రెడ్డి యొక్క భూమి & 9'-2" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: ఎన్. ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి).
3. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీన్ వెంకట్ రెడ్డి పేరున ఉండి నల్గొండ జిల్లా, బిబినగర్ మం॥, గూడూరు గ్రా॥, స్పేస్ వ్యాలీ కౌంటీ వద్ద సర్వే నెం. 357/భాగము లో 633 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 529.26 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ ప్లాట్ నెం. 122 (నివాస జోన్) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 121, దక్షిణం: ప్లాట్ నెం. 123, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెంలు. 119, 118 & 117 (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి).
4. మెస్సర్స్ **Naolin** క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) పేరు ఉండి తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదాద్రి మం॥,పెద్దకందుకూరు గ్రా॥ వద్ద సర్వే నెం. 271/బిలో 9680 చ॥గ॥లు లేదా ఎ. 2-00 గుంటల విస్తీర్ణములోని ఖాళీ భూమి యావదాస్తి (వ్యవసాయేతర భూమి మార్చబడినది). సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వరి డెవలపర్స్‌కు చెందిన భూమి & **Naolin** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: సర్వే నెం. 271లోని భూమి, తూర్పు: సర్వే నెం. 245లోని భూమి, పడమర: **Naolin** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమి (మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్).
5. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి జిహెచ్ఎంసి సర్కిల్ లోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, కొండాపూర్ గ్రా॥, సర్వే నెం. 195లో 2050 చ॥అ॥లు, 55 చ॥గ॥ల అవిభాజ్యవాటా గల "కదిరీస్ అపురూప అర్బన్"లోని 5వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం. 508 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం,తూర్పు: కారిడార్ & స్టెయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం. అపార్ట్‌మెంట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: యజమానుల భూమి, దక్షిణం: 120' వెడల్పు రోడ్డు, తూర్పు: 60' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి)
6. మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మం॥, పెద్దకందుకూర్ గ్రా॥ లోని సర్వే నెం. 272 లో 11198.70 చ॥గ॥లలో 3798.70 చ॥గ॥ల విస్తీర్ణములోని యాదాద్రి దేవాలయ భాగము ఎ దగ్గర, హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 272/ఎ లోని పార్ట్ బి భూమి, దక్షిణం: 15' ఇంటర్నల్ రోడ్డు & ఎన్‌సిపిపిఎల్ మరియు ఎన్‌ఐపిఎల్ యొక్క భూమి, తూర్పు: రోడ్డు & ఎస్. నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజ రాజేశ్వరి డెవలపర్స్ కు చెందిన భూమి (మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్).
7. మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మం॥, పెద్దకందుకూర్ గ్రా॥ లోని సర్వే నెం. 272 లో 11198.70 చ॥గ॥లలో 3700 చ॥గ॥ల విస్తీర్ణములోని యాదాద్రి దేవాలయ భాగము బి దగ్గర, హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 272/ఎ లోని పార్ట్ సి భూమి, దక్షిణం: సర్వే నెం. 272/ఎలోని పార్ట్ ఎ భూమి, తూర్పు: రోడ్డు & ఎస్. నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజ రాజేశ్వరి డెవలపర్స్ కు చెందిన భూమి (మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్).
8. మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మం॥, పెద్దకందుకూర్ గ్రా॥ లోని సర్వే నెం. 272 లో 11198.70 చ॥గ॥లలో 3700 చ॥గ॥ల విస్తీర్ణములోని యాదాద్రి దేవాలయ భాగము సి దగ్గర, హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస & వాణిజ్య భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వాగు & రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 272/ఎలోని పార్ట్ బి భూమి, తూర్పు: రోడ్డు & ఎస్. నెం. 243లోని పొరుగువారి భూమి, పడమర: రాజ రాజేశ్వరి డెవలపర్స్ కు చెందిన భూమి (మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్).
9. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్డు వద్ద మున్సిపల్ డోర్ నెం. 6-3-1090/1/1లోని 1294.29 చ॥గ॥లలో 129.43 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా గల "ఉమ హైదరాబాద్ హౌస్" అను వాణిజ్య కాంప్లెక్స్ నందు తూర్పు వైపు రెండు కార్ పార్కింగ్‌తో కవర్ చేయబడి 3459 చ॥అ॥లు కమర్షియల్ యూనిట్ గల 3వ అంతస్తులో మున్సిపల్ డోర్ నెం. 6-3-1090/1/1/3 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & పొరుగువారి ఆస్తి, దక్షిణం: రాజ్‌భవన్ మెయిన్ రోడ్, తూర్పు: ఖాళీ ప్రదేశం& టిఎస్ఆర్ భవనము, పడమర: కారిడార్, లిఫ్ట్ మరియు పొరుగువారి ఆస్తి (శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి)
10. మెస్సర్స్ **Naolin** క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్టమం॥, పెద్దకందుకూర్ గ్రా॥, సర్వే నెం. 271/ఎఎ (271/అ (సేల్ డీడ్ ప్రకారం)) వద్ద 5394.20 చ॥గ॥లు (మొత్తం అంతర్గత రోడ్ల కోసం గుర్తించబడిన ప్రాంతం మరియు 7706 చదరపు గజాల విస్తీర్ణం మినహాయించి) విస్తీర్ణములోని నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నల్లపు టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఖాళీ భూమి, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఖాళీ ఏరియా (ఎన్ఐపిఎల్ కు చెందినది), పడమర: ఎన్ఐపిఎల్ ఏరియా (మెస్సర్స్ **Naolin** ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
11. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మం॥, పెద్దకందుకూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 270/ఎ, 270/ఎఎ/1, 270/ఇఇ లలో మొత్తం ఎ. 5-00 గుంటలలో ఎ. 1-12.5 గుంటల విస్తీర్ణములోని వ్యవసాయేతర ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వరి డెవలపర్స్‌కు చెందిన భూమి, దక్షిణం: నల్లపు ప్రభాకర్ రెడ్డి కి చెందిన భూమి, తూర్పు: **Naolin** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమి & సర్వే నెం. 270లోని భూమి, పడమర: నేషనల్ హైవే 202 రోడ్డు (శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి).
12. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, బిబి నగర్ మం॥, గూడూరు గ్రా॥, స్పేస్ వ్యాలి, సర్వే నెం. 358 & 358 లలో 630.50 చ॥గ॥ల విస్తీర్ణము కలిగినప్లాట్ నెం. 2లోని నివాస ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 1, తూర్పు: 60' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి)
13. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ గ్రా॥ & మం॥ వద్ద బాలాజీ ఎన్‌క్లేవ్‌లోని సర్వే నెంలు. 808 & 809 లలో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8 తూర్పు భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 7, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 8 పడమటి భాగము (శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి).

తేది: 01.07.2025, ప్రదేశం: సికింద్రాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



केनरा बैंक **కెనరా బ్యాంక్**
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate
బషీర్‌బాగ్ బ్రాంచ్ (0878)
ఇ-మెయిల్: cb0878@canarabank.com
ఫోన్ నెం. 73829 32158

**లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు**

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికీ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తి మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్‌ఓఏ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికీ లాకర్ అద్దెదారులు/ఎల్‌ఓఏ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు.
దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంకు వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.

| క్ర.సం. | బ్రాంచ్ పేరు/సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 230 | రూ. 4720.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | బాలగోని ఈశ్వరమ్మ & భర్త లింగమయ్య గౌడ్, 1-8-3/27, చిక్కడపల్లి, హైదరాబాద్-500029 |
| 2 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 141 | రూ. 7080.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | తస్నీమ్ ఖలీద & 3 1298 జిన్డాయిల్ కాచిగూడ, హైదరాబాద్-500017. |
| 3 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 78 | రూ. 7080.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | వి శకుంతల & ఫ్లాట్ నెం. 207, 2వ అంతస్తు, స్టెర్లింగ్ మెజిస్టిక్ అపార్ట్‌మెంట్స్, పద్మారావ్ నగర్, సికింద్రాబాద్-500003. |
| 4 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 136 | రూ. 7080.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | ఎం ఎస్ ఎ షరీఫ్ & ఇం.నెం. 51, జిఎఫ్, చందులాల్ బౌలి, సిఖ్ విలేజ్, హైదరాబాద్-500009. |
| 5 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 216 | రూ. 2360.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | బల్‌దేవ్ సింగ్ & ప్లాట్ నెం. 118, అవంత్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029. |
| 6 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 121 | రూ. 7080.00 గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయడం లేదు | కె క్రిష్ణన్ & డి.నెం. 6-1-118/29, మధురానగర్ కాలనీ, పద్మారావ్ నగర్, హైదరాబాద్-500027. |
| 7 | బషీర్‌బాగ్ (0878) / 7382932158 | 363 | లాకర్ అద్దె బకాయిలు రూ. 8545.00 | నర్సింహా రెడ్డి & ఫ్లాట్ నెం. 301, నవ్యతేజ రెసిడెన్సీ, జయానగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. |

తేది: 04.07.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## విశ్వాసం లేని విధంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు



**భూపాలపల్లి, జూలై 3 (నినాదం న్యూస్) :** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మల్హర్ మండలం మా సేవలకు మా అభివృద్ధికి మీకు మాకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉన్నది నక్క కు బొక్క దొరికినట్టు విశ్వాసం లేని విధంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు మిస్టర్ దండు రమేష్ పబ్లిక్ ఇయరింగ్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు మేము మా నాయకుడు సొంత సేవలకు మారుపేరు అలాంటి వ్యక్తిపై మాట్లాడడం సిగ్గుచేటు ఇకనైనా నోరు మూసుకుంటే మంచిది నేను చెప్పేది ఏంటంటే ఆనాడు అధికారంలో లేని రోజు 20-10- 2008 పబ్లిక్ ఇయర్ రింగ్ రోజు వచ్చి డిమాండ్ చేసి దాని మీదనే 1- 6- 2016న ఎమ్మెల్యే హోదా లో భూనిర్వాసితుల పక్షాన పాల్గొని మీకు నష్టపరిహారం దానికంటే ఎక్కువ ఆరు లక్షల 50 వేలు ఎకరానికి ఇప్పించింది మా పుట్ట మధన్న కాదా! నీకు తెలియకుంటే మీ శ్రీదర్ బాబుని అడగండి.2008లో మీ శ్రీదర్ బాబు ఎమ్మె ల్యేగా ఉన్నాడు కదా డేంజర్ జోన్ లోని నివాస గృహాలకు ఎంత నష్టపరిహారం ఇప్పించారు?మేము మా నాయకుని తో కలిసి ఆనాటి జెన్కో సిఎండి ప్రభాకర్ రావు కలిసి వినతి పత్రం ఇచ్చి రీ సర్వేకు తీసుకు వచ్చింది నీకు తెలియకుంటే మీ శ్రీధర్ బాబుని అడుగు. ... ప్రకారం జనగామలో మరియు మల్లన్న సాగర్ లో ఇచ్చినటువంటి చట్ట ప్రకారం బూర్నిర్వాసితులకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ వర్తించాలని ఆనాటి మా ప్రభుత్వం ద్వారా స్థానికంగా ప్యాకేజీ వచ్చేలా చేసింది మా నాయకుడు పుట్ట మధుకర్ గారు ... ప్రదర్శిస్తున్నట్లు అనిపిస్తుంది. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ కు పంపిన కండిషనల్ లెటర్ ను పట్టుకొని పర్మిషన్ లెటర్ అని చూపించినపుడే అర్థం అయింది మీ పరిజ్ఞానం ఎందో మేము చేసిన సేవలు మాత్రం ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఉన్నాయి.

## పక్షం రోజుల్లో రహదారి సమస్యను తీరుస్తా

- ఎంపీ ఈటల రాజేందర్ హామీ



**జవహర్ నగర్, జులై3 (నినాదం న్యూస్) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ ప్రధాన సమస్య అయిన రహదారి సమస్యను పక్షం రోజుల్లో తీరుస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. 15 రోజుల్లో డ్రైనేజీ రోడ్డు నిర్మిస్తానని బిజెపి పోరుబాటలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం సాయంత్రం వివిధ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కెఎన్ఆర్ కాలనీ సందర్శించారు. కాలనీ ప్రధాన సమస్య అయిన రోడ్లు, డ్రైనేజీ వీధిదీపాల గురించి కాలనీ ప్రజలు వినతి పత్రాన్ని సమర్పించారు. కాలనీలో నెలకొన్న సమస్యల గురించి సావధానంగా విన్న ఈటెల వారి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో ఉన్న స్మశాన వాటిక రోడ్డును పరిశీలించి ఎంపీ నిధులతో రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కమల్, యాదగిరి, అనిల్ గుప్తా, పండల మహేశ్వరి గౌడ్, కందుల శంకర్, శేఖర్, జర్నలిస్ట్ శ్రీనివాసులు, శంకరాచారి, వంశి గౌడ్, భాను చారి, సదానంద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ ఇచ్చిన ఆశ వర్కర్లు



- వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం, పెన్షన్ అమలు.. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, పోరాడి సాధించుకున్న చట్టాల అమలు డిమాండ్లతో 9న సార్వత్రిక సమ్మె
- సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు ఎ. హేమలత

**మేడ్చల్ మల్కాజిగిరి,జున్3,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పిహెచ్ సీ లో గురువారం సమ్మె/నోటీసు ఇస్తూ,పోస్టర్ విడుదల చేసిన యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ.హే మలత ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతం గా అమలు చేస్తుందని ఇందులో భాగంగా 29 కార్మిక చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చింది .ఇవి అమలులోకి వస్తే బారిగాకార్మిక వర్గం నష్టపోతుం దన్నారు. కార్మిక వర్గం ఎన్నోత్యాగాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మికులకు హాని కలిగించే లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చింది . ఆశ వర్కర్లు ప్రభుత్వ దయా దక్షిణ్యాలు పై ఆధారపడి బ్రతికాల్సిన స్థితి ఉంది. నేటికి ఆశ వర్కర్లకు స్థిరవేతనం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2025 జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపులు ఇచ్చాయి .ఈ సమ్మెలో సిఐటియు అనుబంధ సంఘమైన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు భాగస్వామ్యం అవుతున్నది .కావున మల్కాజిగిరిలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాం. వీరికి కేంద్ర ప్రభుత్వం షరతులతో కూడిన 3000 రూపాయలు పారితోషికం చెల్లిస్తున్నది. ఇందులో కూడా కేవలం 60% నిధులు మాత్రమే కేంద్రం చెల్లిస్తుంది ఈ కాలంలో ఆశలకు పని భారం విపరీతంగా పెరిగింది.నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదు దీనివల్ల ఆశా వర్కర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు ఆశా వర్కర్లకు విధి నిర్వహణలో రక్షణ లేకపోవడం వల్ల ఆశ వర్కర్లకు వేధింపులకు గురి అవుతున్నారు . 2013 లో.45 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని గుర్తించాలని కనీశ వేతనం ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ హెచ్ ఎం స్కీము ప్రైవేటైజేషన్ చేయకూడదని నిర్ణయం చేసింది కానీ నేటికి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు ఈ నేపథ్యంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటుంది అల్వాల్ ఉన్న వాశా వర్కర్లు అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో హేమలత, రాణి, సంతోష్, సుమలత, చంద్రకళ, శోభా మల్కాజిగిరి పిహెచ్ సి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట, చెన్నై- 600015,
CIN U65922TN2015PLC10093,
www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ తాటికొండ సాయి కిరణ్ ...రుణగ్రహీత, 2. శ్రీ తాటికొండ సాయి కృష్ణ, 3. శ్రీ తాటికొండ రాధ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 5-71-6 బైపాస్ రోడ్ ఐలాపూర్ జగిత్యాల టిఎస్., కోరుట్ల, సెమిఅర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం- 505330. మరియు సర్వే నెం: 891, ఐలాపూర్ కోరుట్ల జగిత్యాల టిఎస్, కోరుట్ల, సెమిఅర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం- 505326. రుణ దరఖాస్తు నెం. AP-KRM-JGTL-A000000103 & రూ. 19,00,000/- | 03-06-2025 | 17/06/2025 & 17-06-2025 నాటికి రూ.17,96,367/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, ఐలాపూర్ గ్రామ పంచాయతీ, ఐలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 891లోని 306.00 చ.గ.లు లేదా 255.84 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 820.39 చ.అ.ల ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 820.39 చ.అ.ల ప్లింత్ ఏరియా గల మొదటి అంతస్తు కలిగిన (జగిత్యాల జిల్లా, 505330, ఐలాపూర్ కోరుట్ల బైపాస్ రోడ్ సమీపాన ఇం.నెం. 5-71/6) గల నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: దువ్వా రవి ఖాళీ భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: దీకొండ భాగ్య ఖాళీ భూమి, పశ్చిమం: పి.రాజాం ఖాళీ భూమి. | | |
| 2. | 1. శ్రీ బుదరపు రమేష్ ...రుణగ్రహీత, 2. శ్రీ బుదరపు భారతి ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ బుదరపు మనోజ్ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 6-36 మెయిన్ రోడ్ దగ్గర నాచుపల్లి కొడిమైల్ మండలం జగిత్యాల టిఎస్ 505501, నాచుపల్లి, సెమిఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505501. రుణ దరఖాస్తు నెం. APKRM- JGTL-A000000133 & రూ. 14,00,000/- | 03-06-2025 | 17/06/2025 & 17-06-2025 నాటికి రూ.13,35,796/- |
జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2, మల్కాజిగిరి అధికార పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో పూర్వపు మల్కాజిగిరి మున్సిపాలిటీ క్రింద మారుతీనగర్ వద్ద సర్వే నెం.351 మరియు 354/1లో ప్లాట్ నెం.126 (మొత్తం 300.00 చ.గ.లకు గాను) 20.00 చ.గ.లు లేదా 16.72 చ.మీ.ల సమాంతర అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాలు మరియు పార్కింగ్ ఏరియా కలపకుండా 550 చ.అ.ల మొత్తం ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో ఇం.నెం.42-1095/126 ఆవరణములో మున్సిపల్ నెం.42-319/ ఎఫ్ఎఫ్-2 తో "మహాలక్ష్మీ ఆర్కేడ్" లోని 1వ అంతస్తులో డబుల్ బెడ్‌రూమ్‌తో కూడిన ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2 యావదాస్తి న్యాయబద్ధ తనఖా. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** స్టెయిర్‌కేస్ మరియు యూనిట్ నెం.ఎఫ్ఎఫ్-1, **పడమర:** ఖాళీ ప్రదేశం. **కాంప్లెక్స్ సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.127, **దక్షిణ:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.134, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.

**రిజర్వు ధర : రూ. 24,62,000/- మరియు**
**బయానా : రూ. 2,46,200/-**
**బయానను తేది 21.07.2025న సా॥ 5 గం.లోపు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలం లింక్‌ను రెఫర్ చేయవలెను లేదా బ్రాంచ్ ఇంచార్జ్, కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ వారిని ఏదైనా పనిదినములలో కార్యాలయ పనివేళలలో మరియు ఇ-మెయిల్:cb2752@canarabank.com లో సంప్రదించవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: ఎ) వెబ్‌సైట్: www.baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలము/బిడ్డింగ్ నిర్వహించబడును. ఇ-వేలము అమ్మకము ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటలో భాగముగా ముందు వివరములతో కూడిన నిబంధనల కొరకు వెబ్‌సైట్ వద్ద దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. బి) బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తిని తేది 21.07.2025న ఉ॥10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల మధ్య తనిఖీ చేసుకోవలెను. సి) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయవలెను లేదా సదరు కెనరా బ్యాంక్, ఖాతా నం.209272434, IFSC Code:CNRB0002752 యొక్క ఖాతాకు RTGS/ NEFT / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా తేది 21.07.2025న 05.00 గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. డి) వేలం పైన తెలిపిన రిజర్వు ధర వద్ద ప్రారంభమగును. బిడ్డర్లు రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) గుణింపుగా పెంచుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ముగింపుపై అత్యధిక బిడ్డు (రిజర్వు ధర మించి) దాఖలు చేసిన బిడ్డర్లను విజేత బిడ్డర్లుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డరు పేర అమ్మకము ఖరారు చేయబడును. ఇ) తదుపరి వివరాల కొరకు బ్రాంచ్ ఇంచార్జ్ ఎఆర్ఎం బ్రాంచ్ కెనరా బ్యాంక్, ఇ-మెయిల్ ఐడి cb2752@canarabank.com లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయెన్స్ (baanknet) సంప్రదించవలసిన నెంబర్లు. 8291220220, and E-mail: support.baanknet@psballiance.com, వారిని సంప్రదించవచ్చును. ఎఫ్) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు గెలుపొందిన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున TDS తగ్గించవలెను మరియు బ్యాంక్‌కు TDS సర్టిఫికెట్ ఒరిజినల్ రశీదును దాఖలు చేయవలెను. జి) ఇంటర్‌నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనుటకు ఆసక్తి కలిగి ఉంటే వారు ఎఆర్ఎం బ్రాంచును సంప్రదించవచ్చును, ఫెసిలిటేటింగ్ సెంటర్ గా సదరు బ్రాంచు వారు అవసరమైన ఏర్పాట్లు చేయుదురు.

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు - మెస్సర్స్ పిఎస్‌బి అలయెన్స్ (baanknet) వెబ్‌సైట్ : www.baanknet.com
సంప్రదించవలసిన నెంబర్లు. 8291220220, and E-mail: support.baanknet@psballiance.com,
వేలం విధానం - ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం

తేది: 02.07.2025, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# పార్కులో ప్రభుత్వ సూచిక బోర్డు మాయం



**జవహర్ నగర్, జులై 3( నినాదం న్యూస్):** నందనవనంపార్కులో ప్రభుత్వ సూచిక బోర్డు మాయా మైంది. సర్వే నెం. 510లోని 17గుంటల భూమిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో ప్రజలు సేదతీరేందుకు నందనవనం పార్కును సుందరంగా తీర్చిదిద్దింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పిడిన తర్వాత నందనవనం పార్కును. కబ్జాదారులు నమారూ పాల్లేకుండా చేయాలని పలుమారు ప్రయత్నించారు. ఇటీవల నందనవనం పార్కు ప్రభుత్వానిదేనంటూ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. తాజాగా దుండగులు రాత్రికిరాత్రే సూచికబోర్డును మాయం చేశారు. నందనవనం పార్కును కాపాడాలని స్థానికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాప్ర రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సూచిక బోర్డును పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్



**కుత్బుల్లాపూర్, జూలై 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని సమ్మె పోస్టర్ ను సి ఐ టి యు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ మోదీ ప్రజా , కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిసూచించారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జీడిమెట్ల ప్రాంతంలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న యజమానులు వలస కార్మికులతో అధికారికంగానే 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విర్కో లేబరేటరీస్, నకోడ కెమికల్స్, వసంత టూల్స్, మెట్రో కేం లాంటి చాలా పరిశ్రమల్లో కాంట్రాక్ట్ పేరుతో కార్మికుల శ్రమ దోచుకుంటున్నారని పేర్కొన్నారు. కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని, చట్టం ప్రకారం రావలసిన ఈ ఎస్ ఐ, వంటి సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం లేదు. ఫార్మా అండ్ కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు కనీస భద్రత సౌకర్యాలు కూడా యాజమాన్యాలు కల్పించడం లేదని దీనివలన ఎంతోమంది కార్మికుల ప్రాణాలు (ప్రమాదాలు జరిగినప్పుడు) గాలిలో కలిసిపోతున్నాయి. పట్టించుకోవలసిన లేబర్ అధికారులు అవినీతికి అలవాటై కార్మికుల వైపు కన్నెత్తి కూడా చూసే పరిస్థితులలో లేరు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని కోరుతూ, గతంలోకార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చాడు.ఇవి అమలు జరిగితే 300 మంది లోపు కార్మికులు ఉంటే ఆ సంస్థను యాజమాన్యాలు ప్రభుత్వం అనుమతి లేకుండానే ఎప్పుడైనా మూసేయొచ్చు. కార్మికులకు గతంలో ఉన్న సమ్మెహక్కును ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఈ సందర్భంగా వివరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వానికి

**సూచించే డిమాండ్స్..**

1) నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.
2) కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి.
3) సమన పనికి సమాన వేతనం అమలు చేయాలి.
4) నెలకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి.
5) దరఖాస్తు పెట్టిన 45 రోజులలో యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలి.
6) పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి.
7) ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకూడదు.
8) రైతాంగానికి కనీస మద్దతు ధర అమలు చేయాలి.
9) పేద ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా

HINDUJA HOUSING FINANCE

**హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ముందు పేజీ తరువాయి

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/LAN/LAN మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 46 | 1. శ్రీ జింక పర్శరాం ...రుణగ్రహీత, 2. శ్రీ జింక శారద ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇ.నెం. 4-31, సంకేపల్లె, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505302 మరియు సర్వే నెం. 397, ప్లాట్ నెం 317, ఇ.నెం. 4-51, సంకేపల్లి, ఆర్&ఆర్ కాలనీ, వేములవాడ, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా- 505302. LAN - AP/WGL/KRNR/A000000580 & రూ. 7,05,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 7,10,962/- |
| | సెక్యూరిటీ ఇంటరెస్ట్‌కు సంబంధించి సృష్టించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జతపరచిన మ్యాప్ స్కెచ్‌లో మరింత వివరముగా తెలుపడమైనది. తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వేములవాడ, సంకేపల్లి గ్రామ పంచాయతీ, ఆర్&ఆర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం, సంకేపల్లి రెవెన్యూ గ్రామం, సంకేపల్లి ఆర్&ఆర్ కాలనీ వద్ద క్రింద తెలిపిన సరిహద్దులతో సర్వే నెం. 397లో 242 చ.గ.లు తత్సమానమైన 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 317లో 408.75 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఇ.నెం. 4-51తో ఖాళీ ప్రదేశముతో పాటు ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఓపెన్ ప్లాట్ నెం. 367, ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నెం. 316, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం. 318. | | |
| 47 | 1. శ్రీ సింగోజి భాస్కర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాదరపు మౌనిక ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇ.నెం. 6-27, రుద్రారం, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా- 505402 మరియు సర్వే నెం. 391, ప్లాట్ నెం. 834, ఇ.నెం. 6-35, రుద్రారం, ఆర్&ఆర్ కాలనీ, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా- 505402 LAN - AP/WGL/KRNR/A000000613 & రూ. 11,00,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 10,42,499/- |
| | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వేములవాడ అధికార పరిధి క్రింద ఆర్&ఆర్ కాలనీ, రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, ఆర్&ఆర్ కాలనీ, రుద్రారం గ్రామ పంచాయతీ, సంకేపల్లి రెవెన్యూ గ్రామం, రుద్రారం ఆర్&ఆర్ కాలనీ గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద క్రింద తెలిపిన సరిహద్దులతో పాటు సర్వే నెం. 391లో 242.00 చ.గ.లు తత్సమానమైన (202.00 చ.మీ.ల) విస్తీర్ణము గల ప్లాట్ నెం. 834లో 459.27 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగి ఇ.నెం. 6-35తో ఖాళీ ప్రదేశముతో కూడిన ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 833లోని రుద్రారపు వెంకటేష్ గృహము, దక్షిణం: ప్లాట్ నెం. 835లోని వంకాయల మల్లయ్య గృహము, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 752లోని ఇ.నెం. 5-98తో ఎం.నవీన్‌కుమార్ గృహము. | | |
| 48 | 1. శ్రీ మాటూరి సదానందం ...రుణగ్రహీత, 2. శ్రీమతి మాటూరి రాధిక ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 2-30/2, కూచనపల్లి, కూచనపల్లి, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505467. LAN - AP/WGL/KRNR/A000000769 & రూ. 1350000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 13,64,077/- |
| | ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట మరియు సబ్ రిజిస్ట్రార్ హుస్నాబాద్ పరిధిలో సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, కూచనపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీలో సర్వే నెం. 434లో 191.16 చ.గ.లు లేదా 159.80 చ.మీ.ల విస్తీర్ణములో 584.64 చ.అ.లు లేదా 64.96 చ.గ.లు లేదా 54.30 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి ఇ.నెం. 2-30/2తో ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇ.నెం. 2-30/4తో బద్దిపడిగ అనసూర్య, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: నిమ్మకంటి మల్లయ్య & కూరెళ్ళ శ్రీనివాస్ ప్లాట్, దక్షిణం: ఇ.నెం. 2-30/1తో నిమ్మకంటి ఓదయ్య. | | |
| 49 | 1. శ్రీ ఎడ్ల కిషోర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఎడ్ల రవలి ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇ.నెం. 5-39/ఎ, పెగడపల్లి, కరీంనగర్, సెమీ అర్బన్, పెగడపల్లి, తెలంగాణ, ఇండియా- 505532 మరియు ఇ.నెం. 5-39/1, పెగడపల్లి, జగిత్యాల, సెమీ అర్బన్, పెగడపల్లి, తెలంగాణ, ఇండియా- 505532. LAN - AP/WGL/KRNR/A000000855 & రూ. 9,80,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 9,99,824/- |
| | ఆస్తి వివరణ: రిజిస్ట్రార్ కార్యాలయం మల్యాల్. తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మల్యాల్ మరియు పెగడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జగిత్యాల జిల్లా, పెగడపల్లి మండలం, పెగడపల్లి గ్రామం వద్ద 261.22 చ.గ.లు లేదా తత్సమానమైన 218.41 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 428.90 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 5-39/1తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత భూమి, పడమర: 12' వెడల్పు రోడ్డు, ఉత్తరం: కె. వెంకటరాజం గృహము, దక్షిణం: మెరుగు శ్రీనివాస్ గృహము. | | |
| 50 | 1. శ్రీ పిన్నింటి కమలాకర్ రావు ...రుణగ్రహీత, 2. శ్రీమతి పొత్తునూరి కీర్తన ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 16-6-51, రామగుండం, తిరుమలనగర్, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా - 505208 మరియు సర్వే నెం. 566/ఎ, ఇ.నెం. 4-2-277/6/ఎ, మెడిపల్లి రెవెన్యూ గ్రామం, ఎన్‌టిపిసి కాలనీ, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా-505208. LAN - AP/WGL/KRNR/A000000924 & రూ. 15,00,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 15,26,911/- |
| | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా రామగుండం అధికార పరిధి క్రింద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భీమునిపట్నం హిల్ ఏరియా ఎన్‌టిపిసి, మేడిపల్లి (పిఎం) శివారు వద్ద బ్లాక్ నెం. 02, వార్డు నెం. 4 వద్ద సర్వే నెం. 566/ఎలో 181.50 చ.గ.లు లేదా 151.91 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 488.12 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 4-2-277/6/ఎతో ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మల్లయ్య ఓపెన్ ప్లాట్, పడమర: ఇ.నెం. 5-2-277/6తో గోలివాడ మల్లయ్య, ఉత్తరం: 18'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: భద్రి భూమయ్య ఓపెన్ ప్లాట్. | | |
| 51 | 1. శ్రీ దేశపాండి ఆంజనేయులు ...రుణగ్రహీత, 2. శ్రీమతి దేశపాండి లావణ్య ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 10-149ఇ, ఎల్లారెడ్డిపేట, సెమీ అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505303 మరియు: 10-88/ఎ, ఎల్లారెడ్డిపేట, కరీంనగర్, సెమీ అర్బన్, ఎల్లారెడ్డిపేట తెలంగాణ, ఇండియా- 505303. LAN - AP/WGL/KRNR/A000001023 & రూ. 18,00,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 18,22,216/- |
| | ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం & గ్రామంలోని వాటర్ ట్యాంక్ దగ్గర, సర్వే నెం. 51డిలో 589.57 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి & 74 రన్నింగ్ ఫీట్స్‌తో ప్రహరీ గోడలతో మొత్తం 111.11 చ.గ.లు లేదా 92.90 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో పాటు గ్రామపంచాయతీ నెం. 10-149ఇతో ఎఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోలిపల్లి చంద్రారెడ్డి ఖాళీ ప్రదేశము, పడమర: 12' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, ఉత్తరం: గుర్రం శ్రీకాంత్ భవనము, దక్షిణం: 33' వెడల్పుతో జిపి రోడ్డు. | | |
| 52 | 1. శ్రీ మడెగె మల్లేశం ...రుణగ్రహీత, 2. శ్రీమతి మడెగె సరోజన ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: డోర్ నెం. 4-51-18-1, అనంతారం, ఇల్లంతకుంట, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా- 505402 మరియు: డోర్ నెం. 4-51/18/1, ఇల్లంతకుంట, అనంతారం, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ ఇండియా- 505402. LAN - AP/WGL/SDPH/A000000304 & రూ. 12,50,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 9,20,307/- |
| | ఆస్తి వివరణ: అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల అధికార పరిధి క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, అనంతారం గ్రామం వద్ద 184 చ.గ.లు లేదా 153.45 చ.మీ.ల విస్తీర్ణములో 475 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి డోర్ నెం. 4-51/18/1తో ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: గరిగె రవి గృహము, ఉత్తరం: మూల బాలవ్వ గృహము, దక్షిణం: అల్లెపు రాజు గృహము. | | |
| 53 | 1. శ్రీ తిరుపతి రెడ్డి దేవి ...రుణగ్రహీత, 2. శ్రీమతి మంజులా దేవి ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇ.నెం. 3-85/42, వెంకటాద్రిపేట గ్రామం, చిల్పూర్ మండలం, వరంగల్, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506145 మరియు డోర్ నెం. 3-85/47, వెంకటాద్రిపేట గ్రామం, చిల్పూర్ మండలం, జనగాం జిల్లా, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506145. LAN - AP/WGL/WRNG/A000000282 & రూ. 10,00,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 8,82,693/- |
| | ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ ఘన్‌పూర్ పరిధిలో జనగాం జిల్లా, చిల్పూర్ మండలం, వెంకటాద్రిపేట గ్రామం వద్ద 357.50 చ.గ.లలో 1328 చ.అ.ల ప్లింత్ ఏరియాలో ఆర్‌సిసి కలిగి ఇ.నెం. 3-85/47తో ఖాళీ ప్రదేశముతో కూడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12'-0" వెడల్పు రోడ్డు, పడమర: దేవి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ భూమి, ఉత్తరం: మధుసూదన్ రెడ్డి గృహము, దక్షిణం: దేవి తిరుపతి రెడ్డి వ్యవసాయ భూమి. | | |
| 54 | 1. ఎంఎస్ ఇసురం శ్రీజ ...రుణగ్రహీత, 2. శ్రీ ఇసురం రమేష్ ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: డోర్ నెం. 6-205, రాంనగర్ గ్రామం, నందనం, ఐనవోలు మండలం, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506313 మరియు: డోర్ నెం. 6-205, రాంనగర్ గ్రామం, ఐనవోలు మండలం, హన్మకొండ జిల్లా, రాంనగర్, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506313. LAN - AP/WGL/WRNG/A000000607 & రూ. 6,50,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 6,45,487/- |
| | ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, రాంనగర్ గ్రామ పంచాయతీ బోర్డు పరిధిలో (పూర్వపు వరంగల్ (అర్బన్) జిల్లా) హన్మకొండ జిల్లా, ఐనవోలు మండలం, రాంనగర్ గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద నందనం రెవెన్యూ గ్రామంలో 233.33 చ.గ.లు (లేదా) 195.08 చ.మీ.ల విస్తీర్ణములో 384.37 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్‌తో కలుపుకొని జిపి ఇ.నెం. 6-205తో ఖాళీ ప్రదేశముతో పాటు ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆకులపల్లి నర్సయ్య ఖాళీ ప్రదేశము, పడమర: రాంనగర్ నుండి లింగమగ్రిగూడెం రోడ్డు, ఉత్తరం: బుర్రె బుచ్చయ్య గృహము, దక్షిణం: ఆకులపల్లి సాకయ్య గృహము. | | |
| 55 | 1. శ్రీ జాటోత్ యాకుబ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి జాటోత్ సునీత ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇ.నెం. 3-76, పాపయ్యపేట, సెమీఅర్బన్, చెన్నరావుపేట, తెలంగాణ, ఇండియా- 506332 మరియు: ఇ.నెం. 3-76, పాపయ్యపేట గ్రామం, చెన్నరావుపేట మండలం, వరంగల్, నర్సంపేట, సెమీఅర్బన్, నర్సంపేట, తెలంగాణ, ఇండియా-506332. LAN - AP/WGL/WRNG/A000000784 & రూ. 7,00,000/- | 03-06-2025 | 10.06.2025 & 10.06.2025 నాటికి రూ. 7,03,096/- |
| | ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నర్సంపేట పరిధిలో తెలంగాణ-506132, వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామంలో నెం. 3-76 ఆవరణములో 295.135 చ.గ.లు లేదా తత్సమానమైన 246.82 చ.మీ.ల విస్తీర్ణముతో నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కోరె రవి ఓపెన్ ల్యాండ్ మరియు గృహము, పడమర: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు, ఉత్తరం: జాటోత్ భద్రు ఓపెన్ ల్యాండ్ మరియు గృహము, దక్షిణం: జాటోత్ యాకూబ్ స్వంత భూమి & రోడ్డు. | | |

ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా పైన తెలిపిన రుణగ్రహీత/లు బకాయి మొత్తాన్ని చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ లోని సెక్షన్ 13(2) క్రింద నిబంధనలు అనుసరించి నోటీసు జారీచేసిన 60 రోజుల గడువు తీరిన తరువాత తదుపరి చర్యలు తీసుకోనబడును.

తేది: 04.07.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్ జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు SMFG గా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనెందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (ల) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : / ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. - 607307510419268 1. అర్షద్ షరీఫ్ 2. ఉర్స సయీద్ | నిజామాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో నిజామాబాద్ జిల్లా, బోధన్ టౌన్ మరియు మండలం, శక్కర్‌నగర్, ఎన్ఎస్ఎల్ కాలనీ వద్ద గల డి.నెం.4-4-184 గల ప్రస్తుతమున్న ఆర్‌సిసి మున్సిపల్ గృహము యావదాస్తి. విస్తీర్ణం 26×78=2028 చ.అ.లు లేదా 225.33 చ.గ.లు లేదా 188.40 చ.మీ.లు ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ = 1552 చ.అ.లు & ప్లింత్ ఏరియా మొదటి అంతస్తు 629.58 చ.అ.లు మరియు సరిహద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : క్వార్టర్ నెం.సి/న్యూ-77, ఉత్తరం : దారి మరియు డ్రెయిన్, దక్షిణం : రోడ్. | రూ. 32,90,000/- / రూ. 3,29,000/- | 21.07.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 19.07.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/ వెబ్‌సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, మొబైల్ నెం.9176914699, ఇ-మెయిల్ girish.kumar2@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: niloy.Dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.

సం/-
ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ అధీకృత అధికారి
తేది: 02.07.2025 SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# చర్చి నిర్మించుటకు లక్ష రూపాయల విరాళం



**చేవెళ్ల జులై 3(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం న్యాలట గ్రామం అగాపే సంపూర్ణ సువార్త సంఘం నూతనముగ కట్టబడుతున్న చర్చికి విరాళ ముగా ఒక్క లక్ష రూపాయలు చేవెళ్ల సర్పంచ్ శైలేజ ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్దే వర సమత వెంకట్ రెడ్డి, విరాళం అందజేశారు. అనంతరం చర్చి మెంబర్ సభ్యులు విరాళం అందించినందుకు దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనికి సహకారులుగా నిలబడినటువంటి యువ నాయకులు మద్దెల శ్రీనివాస్ న్యాలట కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ చిట్టెంపల్లి వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరి వృథా జలాల వినియోగమే లక్ష్యం

తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు

దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా..

200 టీఎంసీల వృథా జలాలతో బనకచర్లకు ప్లాన్

వృథా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు

జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు

సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత

మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం

కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు



**కుప్పం, జూలై 3 (నినాదం) :** తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృథ్ధగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం విరీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టలని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవిరీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను విరీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిం దని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.


**HINDUJA HOUSING FINANCE**

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ నవీన్ చంద్ కూనిశెట్టి ...రుణగ్రహీత, 2. శ్రీమతి శశి దేవి కూనిశెట్టి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 7-20-6/14, శ్రీ పాద నిలయం, ప్లాట్ నెం. 86, ఫ్లాట్ నెం. 402, కిర్లంపూడి లేఅవుట్, కోటక్ స్కూల్, చిన్నవాల్టేర్, ఎల్ బి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017. రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000049 & AP/VKP/VSKP/A000000341. | 26-03-2025, రూ. 37,23,507/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ఏడు మాత్రమే) | 03-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా విశాఖపట్నం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్నవాల్టేర్ వార్డు యొక్క టి.ఎస్. నెం. 981, బ్లాక్ నెం. 34తో కవర్‌చేయబడి, ప్లాట్ నెం. 86, కిర్లంపూడి లేఅవుట్ ఏరియా వద్ద పట్టా నెం. 22లోని మొత్తం 1000 చ॥గ॥ల విస్తీర్ణములో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా నెం. 402 తో కలిపి, 45 చ॥గ॥లు లేదా 37.62 మీటర్ల విస్తీర్ణము, 1140 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) "శ్రీ పాద నిలయ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్, 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలము మరియు 3వ అంతస్తులోని ప్రస్తుత డోర్ నెం. 7-20-6 యావదాస్తి. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: టి.ఎస్. నెం. 983 రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 77 మయూరి ప్రేమ్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌లోని టి.ఎస్. నెం. 98, పడమర: ప్లాట్ నెం. 85 మరియు టి.ఎస్. నెం. 987లో దానిపై భవనము, ఉత్తరం: టి.ఎస్. నెం. 987 లోని కోటక్ సేల్‌సైన్ స్కూల్. **3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402 యొక్క సరిహద్దులు:** తూర్పు: స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, దక్షిణం: సెట్‌బ్యాక్ స్పేస్, పడమర: సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం: కామన్ కారిడార్. | | |
| 2 | 1. శ్రీ రాజుబాబు చిందాడ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వెంకట లక్ష్మి చిందాడ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-101, బిసి కాలనీ, స్టేట్ బ్యాంక్ ఎదురుగా, పెనుగొల్లు, ఎస్. రాయవరం, అనకాపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531055. రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000547. | 18-03-2025, రూ. 6,74,307/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల ఏడు మాత్రమే) | 03-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ నక్కపల్లి పరిధి మరియు అనకాపల్లి జిల్లా, ఎస్. రాయవరం మం॥, పెనుగొల్లు గ్రామ పంచాయతీ ప్రధాన రహదారికి దక్షిణం వైపు వద్ద గ్రామ కంఠం సర్వే నెం. 84/18 తో కవర్‌చేయబడిన 400 చ॥అ॥లు, 144 చ॥గ॥లు లేదా 120.9 చ॥మీ॥లు విస్తీర్ణములో ఆర్.సి.సి. స్లాబ్డ్ గృహము డోర్ నెం. 2-101, అసెస్‌మెంట్ నెం. 643 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కార్యనిర్వాహకుల స్థలం అంటే శ్రీమతి యేరల దేముడమ్మ, పడమర: రోడ్డు, ఉత్తరం: చందక నాగరాజ్. | | |
| 3 | 1. శ్రీ సాంబశివ రావ్ కోటె ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ బుజ్జి కోటె ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 3-100, సింగరాయపాలెం, ముదినేపల్లి మం॥, అంబేద్కర్ విగ్రహం దగ్గర, అర్జున్, గుడివాడ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521329. రుణ ఖాతా నెంలు. AP/VWD/IBPT/A000000053. | 19-11-2024, రూ. 7,04,168/- (రూపాయలు ఏడు లక్షల నాలుగు వేల నూట అరవై ఎనిమిది మాత్రమే) | 28.06. 2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కృష్ణా జిల్లా, సబ్ జిల్లా ముదినేపల్లి, ముదినేపల్లి మం॥, సింగరాయపాలెం గ్రా॥, సింగరాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, ఆర్. నెం. 45/1సి వద్ద 121 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన భూమి మరియు ఆర్.సి.సి. భవనం డోర్ నెం. 3-100, అసెస్‌మెంట్ నెం. 346 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా, సరిహద్దులు: తూర్పు: కోటె వెంకన్న కు చెందిన స్థలం, దక్షిణం: కోటె ఏడుకొండలుకు చెందిన స్థలం, పడమర: కోరుకొల్లు రోడ్డు, ఉత్తరం: కోల దాసు కు చెందిన స్థలం, గిఫ్ట్ డీడ్ నెం. 743/2022, తేది: 11.04.2022, ఎస్ఆర్ఓ ముదినేపల్లి. | | |
| 4 | 1. శ్రీ వాసె పృధ్వీరాజ్ ...రుణగ్రహీత, 2. శ్రీ సువర్ణరాజు వాసె ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి రోజ పుష్ప వాసె ...2వ సహ రుణగ్రహీత. అందరి నివాసం: డి.నెం. 1-143, అంగన్వాడి స్కూల్ దగ్గర, ములకలపల్లి గ్రా॥, ముదినేపల్లి మం॥, బొమ్మినంపాడు పోస్ట్, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521343. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000642. | 26-11-2024, రూ. 7,61,620/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ఇరవై మాత్రమే) | 28-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ కైకలూర్, ముదినేపల్లి మం॥, ములకలపల్లి గ్రా॥, ములకలపల్లి గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్. నెం. 12/6ఎలో 484 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥లవిస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన భూమి మరియు ఆర్.సి.సి. భవనం డోర్ నెం. 1-82, అసెస్‌మెంట్ నెం. 79, ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వాసె ప్రాన్సిస్ కు చెందిన స్థలం, దక్షిణం: సిఎస్ఐ చర్చి, పడమర: జంగం ప్రభాకర్ రావుకు చెందిన 3 గజాల వెడల్పు గల జాయింట్ ప్యాసేజ్ ఆస్తికి ఆనుకుని ఉన్న జాయింట్ ప్యాసేజ్, ఉత్తరం: వాసె ఇస్సాక్ కు చెందిన ఆస్తి, రిజిస్ట్రేషన్ పార్టీషన్ డీడ్ నెం. 4653/2022, తేది: 15.09.2022 ఎస్ఆర్ఓ కైకలూర్. | | |

ప్రదేశం: విజయవాడ, తేది: 04.07.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

త్వరలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నాం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, జూలై 3 (నినాదం) :** రాజకీయాలు, కులమతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నెల్లూరు జిల్లాలోని చేజర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సూపర్ 6 హామీలను వరుసగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని వెల్లడించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. ఏపీలో త్వరలో 80వేల కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. చేజర్లలో రూ.1.20కోట్లతో గ్రామ కొలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సంగం బ్యారేజీ పనులని కట్ అండ్ పేస్ట్ లా చేశారని విమర్శించారు. ఇప్పుడు రూ.73 కోట్లతో సంగం బ్యారేజిపై రోడ్ నిర్మాణం చేపట్టి ముంబై హైవేకి కనెక్ట్ చేయబోతున్నామని తెలిపారు. చేజర్లలో రూ.2కోట్లతో చెన్నకేశవ స్వామి ఆలయం పున:నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి

2024 ఎన్నికలపై అనుమానాలను నివృత్తి చేయండి

వచ్చే ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించండి

ఈసీని కలిసి అనుమానాలు వెల్లడించిన వైసీపీ నేతలు



**న్యూఢిల్లీ, జూలై 3 (నినాదం) :** 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘంను వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఎన్నికల నిర్వహణపై ఈసీ పునరాలోచించాలన్నారు. సాయంత్రం 6 తర్వాత ఏపీలోని ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగిందని, నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయన్నారు. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై ఈసీని విచారణ అడిగాం అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. ఈవీఎంలపై అనుమానాలను వ్యక్తం చేస్తూ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలు ఈసీని కలిశారు. ఈసీ సమావేశం అనంతరం ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విరీడియాతో మాట్లాడారు. 'ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై పునరాలోచించాలి. ఎన్నికల సంఘం పిలుపు మేరకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలు, ఓటర్ లిస్టుల విషయంలో చర్చ జరిగింది. 2024 ఎన్నికలకు సంబంధించి అనుమానాల నివృత్తిపై సమావేశం నిర్వహించాం. 2024 ఎన్నికల్లో ఈవీఎంల తీరుపై అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాలని కోరాం. ఈవీఎంలకు, వీవీప్యాట్‌లను కంపారిజన్ చేయమని అడిగాం. బ్యాటరీ చార్జింగ్ విషయంలో కూడా మా అనుమానాలను అడిగాం. పోలింగ్ మొదల్కెనప్పటి నుంచి చివరి వరకు బ్యాటరీ చార్జింగ్‌లో మార్పులను కూడా ప్రశ్నించాం. సాయంత్రం 6 తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయి. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై విచారణ అడిగాం. వీవీప్యాట్‌ల విషయంలో కౌంటింగ్ చేయడానికి వీలులేదని ఎన్నికల సంఘం నిర్బంధంగా చెబుతోంది. బ్యాటరీ చార్జింగ్ విషయంలో రీఛార్జిబుల్ బ్యాటరీలు అని చెప్పారు. ఎక్కువ శాతం పెరిగిన ఓట్లపై పరిశీలిస్తామని ఎన్నికల అధికారులు చెప్పారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ సంఖ్య గణనీయంగా పెరిగింది. రాయచోటి నియోజకవర్గంలో ఓట్ల సంఖ్య పెరిగింది. ఓటర్స్ డేటా తెప్పించి చూస్తామని చెప్పారు. బీహార్లో లాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. ఆంధ్రప్రదేశ్‌లో చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఒప్పుకుంది. ఈవీఎంలపై టెక్నికల్ డౌట్స్ ఉన్నాయని ఆధారాలతో అడిగాం. హిందూపూర్‌లో పోలింగ్ బూతుల వివరాలతో సహా కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించాం. క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. ఓడిపోయామని ఈవీఎంలపై నేపం చూపెట్టట్లేదు. ప్రాక్టికల్‌గా మా వద్ద ఉన్న ఆధారాలను కేంద్ర ఎన్నికల సంఘం ముందు పెట్టాం. వైసీపీకి పార్లమెంట్లో 472 ఓట్లు వస్తే.. అసెంబ్లీలో ఒక ఓటు మాత్రమే వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్లో ఒక ఓటు వస్తే.. అసెంబ్లీకి 464 ఓట్లు వచ్చాయి. టీడీపీకి పార్లమెంట్లో 8 ఓట్లు వస్తే.. అసెంబ్లీకి 95 ఓట్లు వచ్చాయి. ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. పార్లమెంటుకు అసెంబ్లీకి ఓటింగ్ ప్యాటర్న్లో చాలా వ్యత్యాసం వచ్చింది. ప్రపంచంలో ఉన్న అభివృద్ధి దేశాల్లో యూస్, జర్మనీ, యూరప్ లాంటి దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయి . భారతదేశంలో కూడా పునరాలోచించాలని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ

స్థానికంగా దొరికే వస్తువులతో బాంబుల తయారీ

పట్టుకున్న బాంబులు నిర్వీర్యం చేసిన పోలీసులు



**అన్నమయ్య, జూలై 3 (నినాదం) :** రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబూబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకున్నాడని తెలిపారు.ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదికాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. ఇదిలావుంటే రాయచోటిలో ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను పోలీసులు నిర్వీర్యం చేశారు. 30 ఏళ్లుగా పట్టణంలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్దిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారి వద్ద స్వాధీనం చేసుకున్న సూట్ కేసు బాంబులు, బకెట్ బాంబులను రాయచోటి డీఎస్పీ కార్యాలయం పక్కన ఆక్టోపస్ పోలీసులు నిర్వీర్యం చేశారు.

## చేపల వేటలో విషాదం

యువకుడిని లాక్కెళ్లిన భారీ చేప

**అనకాపల్లి, జూలై 3 (నినాదం) :** చేపల వేట విషాదం మిగిల్చింది. భారీ చేప ఒకటి యువకుడి ని లాక్కెళ్లింది. దీంతో అతడి కోసం గాలించినా లాభం లేకుండా పోయింది. నసముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఆ యువకుడు భారీ చేపను చేజిక్కించుకునే యత్నంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన చోడపల్లి యర్రయ్య (26).. ఆయన తమ్ముడు కొర్లయ్య, వాసుపల్లి యల్లాజి, గనగళ్ల అప్పలరాజులు బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపలవేటకు వెళ్లారు. తీరానికి దాదాపు 30 కిలోవిరీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. గేలానికి సుమారు 100 కిలోల బరువుండే కొమ్ముకోనాం చేప చిక్కింది. దాన్ని యర్రయ్య తాడుతో బోటులోకి లాగే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో చేప యర్రయ్యను బలంగా నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. కళ్లముందే యర్రయ్య గల్లంతు కావడంతో కన్నీటిపర్యంతమైన ఆయన సోదరుడు కొర్లయ్య గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు పడవల్లో సాయంత్రం వరకు గాలించినా యువకుడి ఆచూకీ తెలియరాలేదు. దీంతో పూడిమడక గ్రామంలో విషాదం నెలకొంది. తల్లి కోదండమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

## వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

అండగా ఉంటామని హామీ..



**అమరావతి, జూలై 3 (నినాదం) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోద్కెన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్డు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జ్కెలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జ్కెల్లో ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జ్కెలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జ్కెలు నుంచి విడుదలయ్యారు. జ్కెలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఇప్పటికే ఉంది : హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయనగరం, జూలై 3 (నినాదం) :** జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం దారుణమని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హెూంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం విరీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సవిరీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం గంజాయి పండిరచే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షవిరీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జ్కెలుకు తరలించారు.

## ఉగ్రవాదుల ఇంటి నుంచి కీలక వస్తువుల సేకరణ

రాయచోటిలో నివాసమున్న ఇంట్లో ముమ్మర తనిఖీలు

**రాయచోటి, జూలై 3 (నినాదం) :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో 30 ఏళ్లుగా స్థావరాలు ఏర్పరచుకున్న ఉగ్రవాదులను అరెస్ట్ చేశాక పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. వారి ఇళ్ల నుంచి పలు వస్తువులను, తీవ్రవాద సాహిత్యం, పేలుళ్లకు సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే వీరిని అరెస్ట్ చేసిన పోలీసులు కేసులు నమోదు చేశారు. తమిళనాడులో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్దిఖీ, మహమ్మద్ మన్సూరు అలీని 3 రోజుల కిందట ఐబీ అధికారులు అరెస్ట్ చేసి చెన్నైకి తీసుకెళ్లారు. ఐబీ అధికారులు అరెస్ట్ చేసిన తర్వాత రాయచోటి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అనేక పేలుడు పదార్థాలు, బకెట్ బాంబులు, సూట్‌కేస్ బాంబులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇక్కడ స్థావరాలు ఏర్పరచుకున్న ఉగ్రవాదులపై రాయచోటి పోలీసులు వేర్వేరుగా రెండు కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్దిఖీ అలియాస్ అమానుల్లా, ఆయన భార్య షేక్ సైరాబానుపై ఉపా యాక్ట్, పేలుడు పదార్థాల చట్టం, ఆర్మ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. మరో కేసులో ఉగ్రవాది షేక్ మన్సూర్ అలీ, ఆయన భార్య షమీం పైన ఇవే సెక్షన్లు వర్తింపజేస్తూ కేసులు నమోదు చేశారు. గురువారంషేక్ సైరా భాను, షేక్ షమీంను అరెస్ట్ చేసి రాయచోటి కోర్టులో హాజరుపరిచారు. వీరికి ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా విచారించినట్లు సమాచారం. వీరు ఇక్కడ ఎంతకాలం నుంచి ఉంటున్నదీ, ఏమేం చేశారన్నది ఆరా తీస్తున్నారు.

# ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఐఈడీ స్వాధీనం

ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా

కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్



**రాయచోటి, జూలై 3 (నినాదం) :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు.ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడించారు. 'రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనేదానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోనడాని కి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే చేశారా? లేదా? అనేది విచారణలో తేలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది' అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు




చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగు చూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# అమెరికా ఆంక్షలపై అధ్యయనం

## లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం - వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్



వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్– అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

# రుద్రమదేవి వారసులపై క్షుద్ర రాజకీయం!



కొండా సురేఖ.... ధనసరి అనసూయ సీతక్క. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో ఉన్న ఇద్దరు మహిళలు. రాష్ట్రంలోని యావత్ మహిళా జాతికి ప్రభుత్వం తరపున ప్రతినిధులు. ఈ ఇద్దరి ఆడబిడ్డలది భిన్న నేపథ్యం. అయితే, ఇద్దరికీ ఉన్నది ఒక్కటే పైథ్యం. ప్రజలకు సేవ చేయాలన్నదే. వారి లక్ష్యం, ధ్యేయం ప్రజా సంక్షేమమే. బడుగు, బలహీనవర్గాలు, వెనక్కి నెట్టివేయబడ్డ జాతులకు అండగా నిలవాలన్నదే వారికున్న జెండా, ఏజెండా. కానీ, ఈ రోజు సమాజంలో పురుషాధిక్యత వారిని పని చేయనివ్వడం లేదు. వారు చేస్తున్న ప్రతి పనికీ అడ్డుతగలడం, అల్లరి చేయడం చాలా సర్వసాధారణం అవుతున్న దుస్థితి. వేల ఏండ్లుగా వంటిల్లు దాటని స్త్రీలు... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్ల ఇప్పుడిప్పుడే పరిపాలనలో భాగస్వామ్యం అవుతున్నారు. అటువంటి వారిని వెనక్కి నెట్టివేయడం ఎంతటి దుర్మార్గం. మరెంతటి దారుణం.ఇక కొండా సురేఖను అయితే అగ్రకుల మనస్తత్వం ఉన్న ప్రతి మీడియా, సోషల్ మీడియా సైకోలు ఇష్టారీతిన రాతలు రాసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అడ్డగోలు రాతలతో సురేఖమ్మను అవమానపరుస్తున్నారు. కొద్ది రోజులుగా ఏ వార్త చూసినా ఆమె కేంద్రంగానే దాడి కొనసాగుతున్నది. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ గురి చేయబడుతున్న మంత్రుల్లో ముందు వరుసలో ఉన్నది మహిళా మంత్రులే. ఈ దేశానికి పట్టిన దరిద్రం కేంద్రంలో, ఈ రాష్ట్రానికి శనిలాగా దాపురించిన ఒక పార్టీ రాష్ట్రంలో ఏకమై మన ప్రాంత ఆడబిడ్డలు సురేఖమ్మ, సీతక్కలపై విపరీతంగా దాడి చేస్తున్నారు. కారణం... కారకం ఏంటంటే... వారు నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేయడం. బోలాగా మాట్లాడితే... తప్పుబడుతున్నారు. ఇంట్లో తన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా కొండా సురేఖ తన స్టాఫ్కి దావత్ ఇస్తే కూడా ట్రోలింగ్... సాధారణంగా గత ప్రభుత్వంలో మంత్రులు ఫైల్స్ క్లియర్ చేయడానికి డబ్బులు తీసుకునేవారు... తాను మాత్రం ఫైల్స్ కి ఒక్క పైసా తీసుకోను అంటే ట్రోలింగ్... తాను మహిళను కాబట్టి ఒక నాయకుడికి నా ముందు వచ్చి మాట్లాడటానికి నామోషిగా ఉందంటే ట్రోలింగ్... అసలు ఎందుకు మంత్రి కొండా సురేఖను ట్రోల్ చేస్తున్నారు? వీటన్నింటికీ కారణం ఒక్కటే. అది ఏంటంటే... ఆమె బీసీగా పుట్టడమే.... తన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేయడమేనా? ఒక బీసీ మహిళలకు రాక రాక మంచి పోజిషన్ వస్తే ఓర్చుకోలేని స్థితి నేటి దుష్ట సమాజం మన కండ్ల ముందున్నది. అగ్రకుల శక్తుల చేతుల్లో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్లు ఆమెపై నిత్యం దాడి చేయడం యావత్ బీసీ సమాజం స్పందించాలి. లేనిపక్షం మరొక రెండు తరాలు బీసీలు మరింత వెనకబాటుకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు.

ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనకు ఆ మధ్య కొండా సురేఖ వెళ్లారు... అక్కడ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో స్థానిక ఎంపీ, బీజేపీకి చెందిన రఘునందన్‌రావు పద్మశాలీల కుల ఆచారం ప్రకారం ఆమె మెడలో నూలు దండ వేశారు. సురేఖను అక్కగా పేర్కొంటూ తాను ఆమె తమ్ముడినంటూ ఎంపీ చెప్పారు... అంత మంచి వాతావరణాన్ని సైతం బీఆర్ఎస్ స్పాన్సర్డ్ సోషల్ మీడియా అసహ్యకరంగా మార్చివేసింది. అక్కా తమ్ముళ్ల బంధానికి పెడార్థాలు అంటగడుతూ తమ స్పాన్సర్డ్ వికృత సైన్యంతో విపరీతమైన దుష్ప్రచారం చేసింది. అధినేతల నుంచి ఆదేశాలు రావడమే ఆలస్యం ముందువెనుకా చూడకుండా సైకోల మాదిరి చెలరేగిపోయే వికృతసైన్యం సురేఖ వ్యక్తిత్వహననానికి పాల్పడుతోంది. విషాదమేమంటే ఈ వికృత సైన్యంలో అత్యధికులు బడుగు బలహీనవర్గాల వారే... బడుగుబలహీన వర్గాలతోనే అదే వర్గాలకు చెందిన నాయకుల వ్యక్తిత్వ హననాలకు పాల్పడేలా చేయడం దారుణం. ప్రతిపక్ష సోషల్ మీడియా తోడేళ్ల దాడులతో కొండా సురేఖ సన్నిహితుల వద్ద తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యక్ష పోరాటాలే తప్ప ఈ వికృత దాడులు వారి తెలియదు. ఆడబిడ్డలను వేధిస్తున్న సోషల్ మీడియా సైకోలు... కుక్కలు, నక్కల మాదిరి పీక్కుతినే సైకోల భరతం పట్టాలి.

కొండా సురేఖ, సీతక్కలు ఇరువురి కింది స్థాయి నుంచి వచ్చిన నేపథ్యమే. ఒక్కరిది కాలేజీ నుంచి రాజకీయ అరంగ్రేటం చేస్తే... మరొకరిది వామపక్ష పంథా. సురేఖ... 30 ఏళ్ల క్రితమే గ్రామ స్థాయి రాజకీయాల్లో అడుగుపెట్టి నాలుగేళ్లు తిరగక ముందే ఎమ్మెల్యేగా ఎన్నికైన నాయకురాలు.. రాజకీయాల్లో అంత అనుభవం ఉన్న సురేఖను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ స్పాన్సర్డ్ సోషల్ మీడియా చేస్తున్న విష ప్రచారానికి అందరూ ఖండించాల్సిందే. ఎదురుగా నిలిచి పోరాడే తత్వమున్న సురేఖకు ఈ విష ప్రచారాన్ని హ్యాండిల్ చేయడం పెద్ద లెక్క కాదు. కానీ, అడ్డదారుల్లో పోవడం ఆమెకు ఇష్టలేకపోవడమే ఈ విధంగా వారంతా చెలరేగిపోవడానికి కారణం అవుతుంది. ఆమె రాజకీయ జీవితాన్ని, ఓ బడుగు మహిళ రాజకీయ ప్రస్థానానికి చరమగీతం పాడాలని కాచుకు కూర్చున్న దొరలు బ్రహ్మాస్త్రాల ప్రయోగాలు ఎక్కడా పారవన్న విషయం తెలిసుకోవాలి. తొలి నుంచి అన్యాయం మీద, అక్రమాల మీద దూకుడు ప్రదర్శించే నాయకురాలిగా సురేఖకు గుర్తింపు ఉంది. ఓ వైపు వామపక్ష తీవ్రవాద రాజకీయాలకు.. మరో వైపు అందుకు విరుద్ధమైన పచ్చి మితవాద రాజకీయాలకు కేంద్రమైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆ రెండింటికి భిన్నమైన కాంగ్రెస్ నుంచి సురేఖ రాజకీయ ప్రస్థానం మొదలైంది. కళాశాల తర్వాత వెనువెంటనే అవకాశాలతో ఆమె ఎంపీటీసీ సభ్యురాలిగా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలోనే ఎదిగారు. ఇక సీతక్కది కూడా అంతేస్థాయి నేపథ్యం. చిన్నప్పుడే తన చుట్టూ జరుగుతున్న అరాచకాలు, ఆగడాలు చూసి ఉండలేక గన్ను పట్టుకొని నక్సలైట్ ఉద్యమంలో భాగస్వామ్యురాలయ్యారు. ఆపద ఉన్న వారి కోసం అండగా నిలిచారు. అనంతరం, ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయాలంటే, ప్రజా జీవితంలోకి వచ్చి రాజకీయాల్లో వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కకు మంత్రి పదవులు ఇచ్చారు. వీరిలో సురేఖ బలహీన వర్గాలకు చెందిన వారు కాగా.. మరొకరు ఆదివాసీ మహిళ. ఇప్పుడు సురేఖ, సీతక్కలకు మంత్రి పదవి రావడంతో తెలంగాణ రాజకీయాలను పదేళ్లుగా శాసిస్తున్న భూస్వామిక పాలకులకు కంటగింపుగా మారింది.. అందుకే వారిని ఓ నీడలా వెంటాడుతూ సోషల్ మీడియాలో ఇష్టారీతిన ట్రోల్ చేసే దుస్సాహానికి ఒడిగడుతున్నారు. నిరంతరం ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేయించే పనికి పూనుకున్నారు.

**ఆడబిడ్డలకు ఆలంబనగా అణగారినవర్గాలు ఉండాలి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ... ప్రత్యేక తెలంగాణలోనూ రాజకీయాలు పూర్తిగా కొన్ని కులాల ఆధిపత్యం, కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయి.. 50 శాతంపైగా జనాభా ఉన్న బీసీలకు పట్టుమని పది శాతం సీట్లు దక్కడం లేదు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ బీసీ వర్గానికి, అందులోనూ మహిళగా ఉన్న కొండా సురేఖ, సీతక్క రాజకీయాల్లో తమదైన పట్టు కొనసాగిస్తున్నారు. సీతక్క కూడా ఆదివాసీ బిడ్డగా అడుగులేసి మంత్రి స్థాయికి వచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు బీసీ వర్గం నుంచి ఏడు సార్లు శాసనసభకు పోటీ చేసిన చరిత్ర కొండా సురేఖకు మినహా మరొకరికి లేదు. అందులో తీవ్ర భావోద్వేగంతో జరిగిన ఒక ఉప ఎన్నిక, మరో సాధారణ ఎన్నిక మినహా అయిదుసార్లు ఆమె గెలుపొందారు. ఉమ్మడ వరంగల్ జిల్లాను గుప్పిట పెట్టుకున్న ఓ అగ్రకుల దొరకు వ్యతిరేకంగా మడమతిప్పని పోరు చేస్తున్న నాయకురాలు కొండా సురేఖ.. ఆమె రాజకీయ పతనానికి ఆ అగ్ర కులం నేత, ఆయన అనుంగ అనుచరులు ఏకమై సాగిస్తున్న దండయాత్రను బలహీన వర్గాల ప్రజలు తిప్పికొట్టాలి. బీసీ ఆడబిడ్డగా నిలవాల్సిన ఆవశ్యకత ఉన్నది. ఓరగల్లు గడ్డ మీద నుంచి రుద్రమదేవి, సమ్మక్క, సారక్క, హజారే మంగమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళా మూర్తులు వచ్చారు... నేడు అదే గడ్డ మీద కొండా సురేఖ, సీతక్కలు పరిపాలిస్తున్నారు. అందుచేత, వారిపై జరుగుతున్న క్షుద్ర రాజకీయానికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది.



సాగర్ వనపర్తి,
పొలిటికల్ అనలిస్టు

# బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి – 23 ఘడియల 30 విఘడియలు. (సాయం కాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కల గల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్సవాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, హఠయోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు. చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాలపట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంతకాలం తపస్సు చేశాడు. 1916 ఏప్రిల్ 26 న ఉత్తరభారతదేశ యాత్రకు బయలుదేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృతభాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్‌సర్,



హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మకపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగివచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వశాస్త్రము, గజశాస్త్రము, మంత్రపుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచుకొన్నాడు. అనేక యుద్ధవిద్యల్లోను, ఆయుర్వేద వైద్యవిద్యలోను ప్రావీణ్యుడవటంచేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఇతని అజమాయిషీలో తయారయ్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది. చింతపల్లి, కృష్ణదేవు పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్ లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫొటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరుడయ్యాడు.రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది... నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించ వద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్చరణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరుతున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహంలో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమయ్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే.. ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



.నర్సంపేట,జులై 3(నినాదం):నర్సంపేట మండలం రూరల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని సిటిజెన్ క్లబ్ ఆవరణలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రసంగించారు. తను ఎమ్మెల్యే గా ఉన్న హయాంలో తెచ్చిన నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే బ్రిడ్జి లు, చెక్ డ్యాం లు, రోడ్డు నిర్మాణాలు, శంకుస్థాపనలు చేస్తున్నాడా న్నారు. నేను తెచ్చిన జీఓ లు దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే నేడు అదే నిధులతో రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభో త్సవాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాలు, జీవోలు,ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలన్నారు. అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్ల పనులు మాత్రమే చేయడం కాదు అసంపూర్తిగా ఉన్న రోడ్లు,ఇతర పనులను కూడా పూర్తి చేయాలన్నారు. తండాలకు గ్రామపంచాయతీలకు నేను తీసుకువచ్చిన రోడ్లను రద్దు చేసిన ఎమ్మెల్యే వాటి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గోదావరి నీటిని మాదన్నపేట చెరువుతో అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతుల ,వ్యవసాయ అభివృద్ధికి పనిచేయడం జరిగిందన్నారు. పేద ప్రజల వైద్యం, విద్యా కోసం, మెడికల్ కళాశాలను,జిల్లా హాస్పిటల్, తీసుకువస్తే నేడుదాన్ని కాపాడుకునే దిక్కు లేకుండా పోయిందన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో దందాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ,మహిళలకు, వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించినాకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగా లన్నారు. కక్షపూరితంగా మెజర్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ ఇలా త్రిపాఠి



.నల్లగొండ ప్రతినిధి జూన్3 ( నినాదం న్యూస్) : సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఏ ఎన్ సి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ ,ఓపి, మాత, శిశు మరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పీఏ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతి పై తీసుకున్న చర్యలు, సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు, తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని, అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులలు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను,వంట గదిని,టాయ్ లెట్లు, విద్యార్థుల చదువు,భోజనం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు . దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 03(నినాదం న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లో వ్యవసాయ శాఖ అధికారులు వారికి కేటాయించిన ఎరువుల దుకాణాలలో గురువారం ముమ్మర తనిఖీలు చేశారు. దుకాణాల్లో ఎంత మేరకు ఎరువులు వచ్చాయో వాటి వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు తెలుసుకన్నారు. ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కౌటాల వ్యవసాయ అధికారి ప్రేమలత తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



.నర్సంపేట, జులై 3(నినాదం న్యూస్): నర్సంపేట, నల్లబెల్లి మండలాల లోని గ్రామాల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డిపలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శంకుస్థాపన చేశారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం నుండి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద 3 కోట్ల 20 లక్షలతో వ్యయంతో వంతెన నిర్మాణానికి, గురిజాల నుండి కోనాపురం వరకు రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి,ఎన్ ఎచ్ 365 రోడ్డు నుండి అడ్డబాట తండా వరకు రూ.1 కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి,ఆర్ అండ్ బీ రోడ్డు నుండి చింతగడ్డ తండా వరకు రూ.60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి,ఇటికాలపల్లి ఎన్ఎచ్ 365 రోడ్డు నుండి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి,నల్లబెల్లి మండలం రుద్రగూడెం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్,కర్ణాటి పార్వతమ్మ, గజ్జి రాజు, పాలాయి రవి,గడ్డం శ్రీనివాస్, చందర్, శ్రీనివాస్, ఆర్ంబి ఈఈ ఇజ్జ గిరి, డిఈ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రజినీకాంత్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాకు ఆ నీళ్లు వద్దు... మా భూములు ఇవ్వం



.మహదేవపూర్ జులై 3, ( నినాదం న్యూస్): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రైతుల కు సాగునీరు అందించేందుకు కెనాల్ పనుల కోసం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్న ఇరిగేషన్, సర్వే డిపార్ట్మెంట్ అధికారులను మహదేవపూర్ మండల రైతులు అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని కొత్తచెరువు సమీపంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రెవెన్యూ, సర్వే డిపార్ట్మెంట్లు కెనాల్ పనుల కోసం గురువారం సర్వే ప్రారంభించారు. కాగా విషయం తెలుసుకున్న భూములు కోల్పోతున్న రైతులు తమకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎలాంటి అవసరం లేదని మాకు ఆ నీళ్లు వద్దు మా భూములు ఇవ్వం తమకు 60 నుంచి 70 ఫీట్ల లోతులో పుష్కలమైన నీరు లభిస్తుందని తాము వాణిజ్య పంటలు సాగు చేసుకునే రైతులమని ప్రాజెక్టు నీరు మా ప్రాంత భూములకు అవసరం లేదని ముక్తకంఠంతో చెప్పారు. విలువైన మా భూములలో కెన్నాళ్లు నిర్మించవద్దని గ్రామ సభలో , జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, మంత్రి శ్రీధర్ బాబు గారికి విన్నవించుకున్నామని తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా సర్వే ఎందుకు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. తమ ప్రాంత రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా తమ భూములను నాశనం చేసే విధంగా ఈ కెనాలను నిర్వహిస్తు న్నారని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని ఈ ప్రాంతంలో ఈ కెనాల్ పనులను నిలిపివేసేలా అధికారులకు సూచించాలని వారు ప్రాదేయపడ్డారు. కేవలం ఎంజాయ్ మెంట్ సర్వే మాత్రమే చేస్తున్నామని ఎవరెవరు భూములు కోల్పోతున్నాయో తెలుసుకొని వారికి నోటీసులు అందజేసిన తర్వాతనే పనులు నిర్వహిస్తామని మహదేవపూర్ తహసిల్దార్ రామా రావు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ ఇది ప్రభుత్వ ఆర్డర్ అని సర్వేను అడ్డుకోవడం సబబు కాదని సర్వే అయిన తర్వాత భూములు కోల్పోతున్న రైతులు విన్నపాలు చేసుకోవచ్చని రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినా రైతులు వినకపోవడంతో అధికారులు వెనుతిరిగి వెళ్లారు. ఈ సర్వేలో ఇరిగేషన్ ఏఈ భరత్, రెవెన్యూ సూపర్డెంట్ రఘు తో పాటు సర్వే అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి: మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి



. సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 3 (నినాదం న్యూస్) : ప్లాస్టిక్ వినియోగం వలన వాతావరణానికి ముప్పు ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి సూచించారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవ సందర్భంగా సూర్యపేట పట్టణం తాళ్లగడ్డ 29వ వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముప్పారపు నరేందర్, నల్లపాటి మమత శ్రీకాంత్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డీ ఈ ఈ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి, ఇతరులు పాల్గొన్నారు.

## భూ కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి



.మహాదేవపూర్ జులై 3, (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు ఫిర్యాదుచేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ మరియు షెడ్యూల్ కులాల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని కబ్జా చేయడం సరికాదన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం చాలా దుర్మార్గమని గతంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోయిన ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకూర్తి శ్రీనివాస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సభ



. నూతనకల్ జూలై 3 (నినాదం న్యూస్): క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టేందుకు అందులో భాగంగా గ్రామ,బ్లాక్,మండల కమిటీ లు శుక్రవారం నాడు లాల్ బహు దూర్ స్టేడియంలో పాల్గొనాలని మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నా రు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరు కారున్నారని ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడానికి అవసరమైన చర్యలపై ఆయన దిశానిర్దేశం చెయ్యనున్నారని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలం : మాజీ ఎమ్మెల్యే



.సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 3 (నినాదం న్యూస్) : ప్రజా ప్రభుత్వమని గొప్పలు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ విమర్శించారు. గురువారం తుంగతుర్తి మండలం శాలిగౌ రారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కనబడుతుందని గ్రామాలలో పోలీసు వ్యవస్థను ఉపయోగించి నాయకులు ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండి పడ్డారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై సోషల్ మీడి యాలో కేసులు పెడుతూ భయాందోళనకు గురి చేయడం సబబు కాదని అన్నారు. తెలంగాణ ప్రజలకు 420 హామీలను ఇచ్చి కేసీఆర్ కేటీఆర్ పై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు .మహా న్యూస్ యాజమాన్యం కేసిఆర్ కు కేటీఆర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాము దాడులు మొదలు పెడితే అది వేరేలా ఉంటుందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి కనబడటం లేదని రాష్ట్రంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని, వేసిన విత్తనాలు ఎండిపోతున్న రైతాంగం అప్పుల పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ కి నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని విమర్శించారు. తన రాజకీయ గురువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్ళల్లో ఆనందం చూడటానికి కృష్ణా నది తో పాటు గోదావరి జలాలను సైతం ఆంధ్రకు అప్ప చెబుతున్నారని తెలిపారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడితే భయపడే ప్రసక్తి లేదని ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పట్టుపట్టాడు.... కొలువు కొట్టాడు



. నూతనకల్ జూలై 3 (నినాదం న్యూస్ ): అతను సాధారణ మధ్య తరగతి కుటుంబం చదు వుకునే దశలో లక్ష్యం నిర్దేశించుకున్నాడు. ఇందుకు తగ్గట్టుగా సాధన చేశాడు. వివరా ల్లోకి వెళ్తే సోమ్లతండా గ్రామానికి చెందిన యువకుడు గుగులోతు శ్రీకాంత్ జూనియర్ ఇంజనీర్ ఆర్ఆర్బీ లో కొలువు కొట్టాడు. అతను మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో 10వ తరగతి చదివి,బీటెక్ (సివిల్) పూర్తిచేసుకుని ఆర్ఆర్బీ లో నోటిఫికేషన్ రావడంతో మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పరీక్షకు సిద్ధమై ఫలితం దక్కిందని ఆనంద వ్యక్తపరిచాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు హుస్సేన్, కౌసల్య హర్ష వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి భరోసా



. నూతనకల్ జూలై 3 (నినాదం న్యూస్): మండల పరిధిలోని కొత్తతండ గ్రామం ఆవాసం భాగ్యతండాలో వారం క్రితం గుగులోతు పంతులు ఒక్కగానొక్క కుమారుడైన మణికు మార్ (23). అకాస్మికం గా మరణించ దంతో తల్లిదండ్రుల బాధను చూసిన అదే గ్రామానికి చెందిన నవయువ బంజర యూత్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో 20వేల రూపాయలను మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ సాయం చేయడంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమన్న, శ్రీకాంత్, బాలకోటి, మదార్,నాగరాజు, రమేష్, వాసు తదితరులున్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ



.మహదేవపూర్ జులై 3,( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. టిఆర్ఎస్ మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న కుమారున్ని, మండలంలోని అన్నారం, మద్దులపల్లి గ్రామాలలో పలు కారణాలతో బాధపడుతున్న కుటుంబాలతో పాటు ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు అలీమ్ ఖాన్,పెండ్యాల మనోహర్, తడుకల రమేష్ తోపాటు ఆయా గ్రామాల కు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీపీఎస్ పాఠశాలలను సందర్శించిన డీటీడీవో సౌజన్య



.వరంగల్ జులై3 (నినాదం న్యూస్ ) : ఖానాపురం మండలంలోని పలు గిరిజన గ్రామాలలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలను వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సౌజన్య సందర్శించారు. ఈసందర్భంగా సౌజన్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా విద్యార్థులు శుభ్రత పాటించేలా అవగాహన కల్పించా లని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత శు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ఉపాధ్యాయులు చూడాల న్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హజరయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు. ఖానాపురం మండలంలోని గొల్లగూడెంతండా ,కోమటిపల్లితండా ,వజీనపల్లి,నర్సంపేట శివారు వడ్డెరకాలనీలో జీపీఎస్ పాఠశాలలను సందర్శించి పలు సూచనలు చేశారు. గొల్లగూడెం తండాలో లబ్దిదారుడు నిర్మిస్తున్న ఇందిరమ్మఇంటిని పరిశీలించారు. కోమటిపల్లితండాలో విద్యార్థులతో పాటు మధ్యాహ్నభోజనం చేశారు. ఈకార్యక్రమంలో డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలి



. మహాదేవపూర్ జులై 3 ( నినాదం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మన తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం డిటిఫ్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సూరారం బొమ్మపూర్ జిల్లా పరిషత్, అంబటిపల్లి, రాపల్లి కోట ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్స్ పదవి విరమణ బెనిఫిట్స్ పెండింగ్ డిఎల్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మడక మధు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా అడః కమిటీ సభ్యుడు మొండయ్య, ఎర్రయ్య బిక్షపతి తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ కు పెరుగుతున్న వరద

### - లక్ష్మీ బ్యారేజ్ లో 85 గేట్లు ఎత్తివేత



. మహాదేవపూర్ జులై 3 ( నినాదం న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు లక్ష్మీ బ్యారేజ్ వద్ద వరద పెరిగిపోతుంది. మహా రాష్ట్రలో కురుస్తున్న వర్షాల కు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహి స్తుండటంతో ఇరిగేషన్ అధికారు లు బ్యారేజ్ లోని మొత్తం 85 గేట్లు ఎత్తి ఇన్ఫ్లో 73 వేల 400 క్యూసెక్కులు రాగా అవుట్ ఫ్లో సైతం అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు సూచిస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు



.మల్హర్ జూలై 03 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ మరియు మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ సీనియర్ నాయకుడు మంతెన సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో వేయడం జరిగింది అధ్యక్షులుగా ఖమ్మంపల్లి సందీప్ మాదిగ ఉపాధ్యక్షులుగా ఇందారపు రాజ సమ్మయ్య మరియు ఇందారపు సాగర్ ప్రధాన కార్యదర్శిగా జంగం పోశయ్య సహాయ కార్యదర్శిగా తుంగపల్లి రమేష్ ప్రచార కార్యదర్శిగా జంగం సమ్మయ్య కోశాధికారిగా ఇందారపు వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా తాండ్ర మల్లేష్ మరియు కేసారపు చంద్రయ్య గార్లను నియమించడం జరిగింది కార్యక్రమంలో ఇందారపు ప్రభాకర్ నారామల్ల నవీన్ ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు బూడిద సదానందం ఇందారపు కుమార్ ఇందారపు శ్రీకాంత్ బూడిద సది తాండ్ర పవన్ జంగం అనిల్ ఇందారపు చరణ్ ఇందారపు ఆది తాండ్ర చిరంజీవి ఇందారపు రోజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు



చింతపల్లి, జూలై 3( నినాదం న్యూస్): దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమా రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, శ్రీరామదాసు వెంకటాచారి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, పోలా అశోక్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను భారీ గజ మాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మంత్రి పదవిని అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు నాయకులు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించి, వృద్ధులకు, ప్రభుత్వ ప్రైవేటు వైద్యశాలలలో ఉన్న రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



. చింతపల్లి, జూలై 3 (నినాదం న్యూస్) : ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య కోరారు. మం డల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో మొదటి వారం నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్ ఇందిర, కొరివి రాధాకృష్ణ, అటెండర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : ఎమ్మెల్యే



**నాచారం, జులై 3 ( నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ లో 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. సావర్కర్ నగర్ రోడ్ నెంబ ర్ మూడు, ఎరుకల బస్తీలో, శ్రీరామ్ నగర్, వి ఎస్ టి కాలనీలలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కొద్ది రోజుల్లో నాచారం డివిజన్‌ను నెంబర్ వన్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. తొందరలోనే పటేల్ కుంట చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తామని, రాబోయే రోజుల్లో చెరువులోకి మురుగు నీరు రాకుండా చేస్తామని తెలియజేయడమై నది. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ వినీత్ బారాసా నాయకులు, కార్యకర్తలు, సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎరుకల బస్తి వాసులు, శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు మరియు విఎస్టి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



- సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, జులై 3 (నినాదం న్యూస్) :** పర్యావరణానికి అత్యంత ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించుటకు అన్ని వర్గాల ప్రజల సమిష్టి కృషి అవసరమని మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ సొంటి రెడ్డి పున్నా రెడ్డి తెలిపారు. జులై 3న అంతర్జాతీయ (ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, కప్స్, ప్లేట్స్) బ్యాగ్ రహిత దినోత్సవం జరుపుకుంటారు. దీన్నే "అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే" అని కూడా అంటారు.ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్కెట్ కు వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్ళాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ప్లేట్లు కప్స్ సంచుల వాడకాన్ని సంపూర్ణంగా నిషేధించబడాలంటే ప్రజలందరూ అవగాహన పెంపొందించుకొని సమిష్టి కృషి చేయాలని పున్నారెడ్డి వివరించారు.

## డాక్టర్ లక్ష్మణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వైబావ్ రెడ్డి



**చేవెళ్ల జులై 03(నినాదం న్యూస్):** బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పుట్టిన రోజును పురస్కరించుకొని చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాజుల రామారం డివిజన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఉప కమిషనర్ మల్లారెడ్డి

- ఉప కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న సిద్ధనోళ్ల సంజీవరెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లా రెడ్డి గురువారం గాజులరామారం డివిజన్లోని పలు ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత ఇతర అంశాలను పరిశీలించుటకు ఆకస్మి కతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా 125 డివిజన్ గాజుల రామారం చౌర స్తాలో, బాలాజీ లేఔట్ ఓక్షిత్ ఎంక్లేవ్ లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి గాజులరా మారం చౌరస్తాలో గతంలో ఉన్న కమాన్ తొలగించడంతో అక్కడే ఉన్న రాతికుప్పలను తొలగించాలని ఉపకమిస్టర్ మల్లారెడ్డి దృష్టికి తెచ్చారు. ఆకస్మిక తనిఖీలు చేయడం వలన పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహిస్తారని సంజీవరెడ్డి ఉప కమిషనర్ కు సూచించారు.

## యాద్గార్‌పల్లి గ్రామం గండి చెరువు వద్ద అనుమతిలేని రిసార్ట్ నిర్మాణం !

- అక్రమ నిర్మాణం పై అధికారులు ఎందుకు మౌనం



**కీసర, జూలై 03, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 169లో, గండి చెరువు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఓ భారీ రిసార్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణం పై స్థానిక మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తుండటంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రిసార్ట్‌కు ఎలాంటి అనుమతులు లేవని తెలిసినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. "ఓ పేదవాడు తన సొంత స్థలంలో చిన్న నిర్మాణం చేపడితే, వారిని ముప్పుతిప్పలు పెట్టి కూల్చే వరకు వదలని అధికారులు, అనధికారికంగా జరుగుతున్న ఈ రిసార్ట్ నిర్మాణం ఎందుకు కనబడటం లేదు? భారీ ఎత్తున ముడుపులు అందాయా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న యజమానులపై, అలాగే వారికి సహకరిస్తున్న అధికారులపై తక్షణమే



చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, ఇటువంటి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బాధ్యులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో ప్రగతి సాధించాలి

- సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి
- శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల జులై 03(నినాదం న్యూస్):** చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ,ఏడిఓ ఎమ్మార్వో, ఎంపీడీవో వ్యవసాయ ఏడి మరియు ఇతర ప్రభుత్వ అధికారులతో స్థానిక శాసనసభ్యులు,కాలే యాదయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ఎంతమందికి జరిగింది,రుణమాఫీ జరగని రైతులు ఇంకా ఎంతమంది ఉన్నారని, రైతు బంధు పథకం ఇతర అంశాల పై ఆరా తీశారు. ప్రభుత్వం తరఫున ఉచితంగా పంపిణీ చేసే విత్తనాలను రైతులకు చేరవేయాలని, రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో మొన్నటి వరకు జరిగిన భూ భారతి రెవెన్యూ చట్టం పై జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమాలలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని ఎమ్మార్వో లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు నిర్మించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రాని వారికి రెండవ విడతలో మంజూరయ్యే విధంగా చూడాలని ఎంపిడిఓ లను ఆదేశించారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ ఎంపీడీవోలు ఎమ్మార్వోలు వ్యవసాయ శాఖ అధికారులు , ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సభకు భారీగా తరలి వెళ్దాం

- పార్టీ కార్యకర్తలకు భీమ్ భరత్ పిలుపు



**చేవెళ్ల జులై03 (నినాదం న్యూస్):** ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు భారీగా తరలి రావాలని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పిలుపునిచ్చారు.గురువారం చేవెళ్ళ నియోజకవర్గం, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా 4వ తేదీన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగే సభకు భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని సూచించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసి డెంట్ నర్సింలు చెన్నయ్య చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సర్కారు బడులకు దాతల సహకారం అభినందనీయం

- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్



**కొడంగల్, జులై3 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివి నిరుపేద విద్యార్థులకు వివిధ సంస్థల నుంచి దాతలు ముందుకు వచ్చి బోధనా అభ్యసన సామాగ్రిని ఉచితంగా అందజేయడం ఎంతో అభినందనీయమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం దుద్యాల మండల పరిధిలోని నాజ్ ఖాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పలకలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లకు ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు దాతలు అందించే సహకారం ఎంతో అభినందనీయమన్నారు. వందేమాతరం ఫౌండేషన్ బలబీమ న్యూస్ ఛానల్, మాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు ఉచితంగా పలకల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుద్యాల ఉపాధ్యాయులు రాములు, మాజీ సర్పంచ్ సాయిలు గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, షకనప్ప, ఉపాధ్యాయిని నందిని వందేమాతరం ఫౌండేషన్ బలబీమ న్యూస్ ఛానల్ మాస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## వాణిజ్య సముదాయాలపై తనిఖీలు.. జరిమానా



**కాప్రా జూలై3 (నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలో పలు వాణిజ్యసముదాయాలు, హోటళ్లపై అధికారులు తని ఖీలు నిర్వహించి అపరిశుభ్రంగా ఉన్న వారికి జరిమానా విధించారు. సర్కిల్ డిసి జగన్ ఆదేశాల మేరకు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పర్యవేక్షణలో గురువారం ఈసీఐఎల్ , కుషాయిగూడ ప్రధాన రోడ్డు, చక్రిపురం చౌరస్తాలో ఉన్న పలు దుకాణాలను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను, చిరు తినుబండారాల బండ్లను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అపరిశుభ్రంగా ఉన్న హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, దుకాణాల యజమానులకు జరిమానా విధించారు. ఇలా పదిమందికి పైగా రూ.18000 జరిమానా విధించినట్లు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ముద్ర న్యూస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర దుకాణాల్లో ముందు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే హోటల్లో తినుబండారాలను సూచి , శుభ్రతతో వినియోగదారులకు అందజేయాలన్నారు. నిల్వ ఆహార పదార్థాలను ప్రజలకు వడ్డించవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ విభాగం అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జులై 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శుభ కార్యక్రమాలు,వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. 132 డివి జన్ జీడిమెట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటా సిద్దిరాములు పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ ని మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు ఆశీస్సులు పొందారు . ఈ సందర్భంగా కుంట సిద్ధిరాములు ఎమ్మెల్సీ శాలువా తో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చదువుతోనే పేదల జీవితాల్లో వెలుగులు

- పేద పిల్లలకి సేవచేయడంలోనే ఆనందం
- మెర్సీ హ్యాండ్స్ పౌండేషన్ అధ్యక్షురాలు కెరోలిన్



**జవహర్ నగర్, జులై3 (నినాదం న్యూస్):** పేద పిల్లలకి సేవ చేయడంలోనే ఆనందం దాగి ఉందని, చదువుతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని మెర్సీ హ్యాండ్స్ పౌండేషన్ అధ్యక్షురాలు కెరోలిన్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని చెన్నాపురం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెర్సీ హ్యాండ్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో గురువా రం బ్యాగులు, స్టేషనరి వస్తువులు అందజే శారు. ఈ సందర్భంగా కెరోలిన్ మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య తోపాటు పౌష్టికాహారం అందజేస్తున్నా రని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. మెర్సీ హ్యాండ్స్ పౌండేషన్తో పేద పిల్లలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెర్సీ హ్యాండ్స్ పౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు పూర్తి చేయాలి

- బూత్ లెవెల్ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్




**కోడంగల్,జులై 03 (నినాదం న్యూస్) :** బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలిం చాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు,సూపర్ వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు, ఓటర్ జాబితాలో అవసరమైనచో పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల కు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు, పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు, ఓటర్ల జాబి తాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా ను సవరించాలన్నారు,ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని,కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు, మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు, చేర్పులు , పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్.బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జులై 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ షిరిడి హిల్స్ లో వారా హి దేవి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమాన్విత అమ్మవారైన వారాహి అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి బాల కిషన్, కాలనీ వాసులు ప్రభాకర్ రావు, యశస్వి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, తెలంగాణ సాయి, చందు, చిన్నా చౌదరి, కరుణాకర్ రాజు, ప్రసాద్, మహేష్, శివా నాయక్, జునైద్, గౌస్ పాల్గొన్నారు.

## మొక్కలు మానవాళికి జీవనాధారం



**కొడంగల్, జులై 03 (నినాదం న్యూస్) :** మొక్కలు మానవ మనుగడకు జీవనాధారమని తెలంగాణ ఉద్యమకారుడు,హరితసేన జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలోని నవీన ఆదర్శ పాఠశాలలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా హరితసేన వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలన్నారు. నివాసయోగ్యమైన పరిసరాల కల్పన రానున్న తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణ%శీ% అందించాలంటే చెట్లు నాటాలి అన్నారు. కుటుంబంలో ఏ వేడుక జరిగినా ఆ సందర్భంగా పిల్లలతో ఒక మొక్క నాటించాలన్నారు, ప్రతి విద్యార్థి ఇంటి వద్ద కానీ కళాశాలలో కానీ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని కాపాడాలన్నారు,పచ్చదనం కంటికి ఆహ్లాదాన్నిచ్చి ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తుందన్నారు, అశోక చక్రవర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు, జనాభా పెరిగిందన్న కారణంతో పచ్చని చెట్లను నరికి వాటి స్థానంలో నివాసాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు, చెట్లు మానవాళికి కావలసిన ప్రాణవాయువు అయినా ఆక్సిజన్ ను ఇచ్చి కార్బన్ దయాక్సైడ్ ను పీల్చుకుంటాయి అన్నారు, వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గించాలంటే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, కవి రచయిత మాసాని వెంకటయ్య,హరితసేన మండల అధ్యక్షులు తలారి మల్లేష్,వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉద్యమ కారుడు మల్లేష్, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేహరాజ్, సన, ప్రభాకర్, సునీత, నజియా, అరుణ జ్యోతి, సంగీత, అతిక్ అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిని సందర్శించిన డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్



.జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) : హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను గురువారం కరీంనగర్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులలో తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలోని ల్యాబ్ ను పరిశీలించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందుల కొట్ట లేకుండా చూసుకోవాలని సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి కి తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇలాంటి అజాగ్రత్తలు అసౌకర్యాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వైద్యులపై ఉంటుందని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిభిరం




కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్):కొత్తపల్లి మండలం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసిజి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ. బద్దిపల్లి గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, రాచమల్ల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పోర్తి మల్లారెడ్డి,రాచమల్ల సంజీవ్ , రాచమల్ల సుగుణాకర్ , రాచమల్ల మహేందర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోటకర్ణాకర్, శ్రీకాంత్,సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేత



కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్): కరీంనగర్ రూరల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. సప్తగిరి కాలనీకి చెందిన అబ్దుల్ రెహమాన్ తన మోటో ఏడ్జ్ ఫోన్‌ను 2024, సెప్టెంబర్ 2వ తేదీన నగునూరులో పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన రూరల్ పోలీసులు, టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఆచూకీని గుర్తించేందుకు కృషి చేశారు. ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కశ్మీర్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు, దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గురువారం నాడు, రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి పోగొట్టుకున్న ఆ మోటో ఏడ్జ్ ఫోన్‌ను దాని యజమాని అబ్దుల్ రెహమాన్‌కు తిరిగి అప్పగించారు. తన ఫోన్ తిరిగి లభించినందుకు అబ్దుల్ రెహమాన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫోన్‌ను ట్రెస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ఏ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## మెడికల్ రిప్‌ల హక్కులను కాపాడాలి
### -పప్పుల సురేష్

కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్): మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బిఎంఎస్ ఆర్‌పి రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ, మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ, జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి , కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. బిఎంఎస్ ఆర్‌పి కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్ లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగానికి చేసిన గత పాలకులు

- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, జులై 3 (నినాదం న్యూస్): గత పాలకులు నగరంలో అభివృద్ధి పనుల పేర ప్రజాధనం దుర్వినియోగం చేశారని అంచనాలు విచ్చల విడిగా పెంచి అశాస్త్రీయంగా నాణ్యతా లోపంతో పనులు చేయడం వల్ల రెండు సంవత్సరాలు గడువక ముందే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని వీటి మీద విచారణ జరిపించాలని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్మార్ట్ సిటీ పనులు మరియు కూడళ్ల సుందరీకరణ పనులలో నాణ్యత లోపిస్తుందని కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేస్తే బిజెపి మాత్రం ఒక్క రోజు కూడా నోరు మెదపలేదని అందుకే ఆరోజే మేము వీరిద్దరి మధ్య చీకటి ఒప్పందం ఉందని గుర్తించామని అదే నిజమైందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగర అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా రాలేదని బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలోని స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా 159.24 కోట్లు విడుదల చేసిందని సిఎం అస్యూరెన్స్ పనులకు సంబంధించి ముప్పై రెండు కోట్లకు గ్రాంట్ ఇచ్చిందని పట్టణ ప్రగతికి సంబంధించిన రెండున్నర కోట్లు చెల్లించిందని బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తుందని రాబోయే రోజుల్లో బల్దియాపై కాంగ్రెస్ జండా ఎగురవేయడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,చర్ల పద్మ,కట్ల సతీష్,దన్నా సింగ్, ఖంరోద్దీన్,షబానా మహ్మద్, జ్యోతి రెడ్డి,ముల్కల కవిత,తిరుమల, హసీనా,కుర్ర పోచయ్య, సుదర్శన్,నెల్లి నరేష్, వంగల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం చొరవతో తీరిన మెడికల్ విద్యార్థుల కష్టాలు

- మంత్రి ప్రోద్బలంతో విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్
- ఇద్దరికీ కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లా ఆర్టిఏ మెంబర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ ఇటీవల కొత్తపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా హాస్టల్ మేస్ కాంట్రాక్టర్ను మార్చాలని మరియు కళాశాల విద్యార్థుల కోసం ఆర్టిసి రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అధిక వేగంతో వెళ్తున్న వాహనాల రాకపోకల నియంత్రణ కోసం భారీకేట్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల నుండి వచ్చిన వినతులపై స్పందించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గారు సమస్యల పరిష్కారం కోసం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పడాల రాహుల్ నేతృత్వంలో సమస్యలపై అధ్యయనం చేసి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది ఈ మేరకు కళాశాల మెస్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు పట్ల అధికారులతో మాట్లాడి నేడు హాస్టల్ మెస్ కాంట్రాక్టర్ను మార్చడంతో పాటు విద్యార్థులకు న్యాన్యమైన ఆరోగ్యకరమైన భోజనం అందించే విధంగా ఏర్పాటు చేసినారు. అలాగే ఆర్టిసి రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కళాశాల విద్యార్థులు చేసిన విజ్ఞప్తి మేరకు ఆర్.ఎమ్ రాజు ని సంప్రదించి నేడు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు అధిక వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలను నియంత్రిం చేందుకు గాను పోలీస్ కమిషనర్ ని సంప్రదించి కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థుల సమక్షంలో భారీ కేట్లు ఏర్పాటు చేయడం జరిగింది.నేషనల్ డాక్టర్స్ డే రోజు జరిగిన జిల్లా కలెక్టర్ గారి సమావేశంలో పాల్గొన్న జిల్లా ఆర్టిఏ మెంబెర్ పడాల రాహుల్ వైద్య కళాశాల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్లడం జరిగింది అని చెప్పారు, ప్రభుత్వం తో చర్చించి మిగతా సమస్యలు నూతన హాస్టల్, అకాడమిక్ భవనం, రానున్న అకాడమిక్ ఇయర్ లో వచ్చే విద్యార్థుల కొరకు గోడౌన్ ను ఆధునాకరించి అందుబాటులో తీసుకురావాలి అని కోరారు. అకాడమిక్ భవనం కంటే ముందుగా హాస్టల్ భవన నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని, అలా చేయడం ద్వారా విద్యార్థులకు రవాణా సమస్య, మేస్ సమస్య, హాస్టల్ సమస్య శాశ్వతముగా పరిష్కారం అవుతుంది అని కలెక్టర్ ని కోరినామన్నారు.త్వరలోనే విద్యార్థులతో కూడిన డెలిగేషన్ తో కరీంనగర్ జిల్లా మంత్రి, రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారుయువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల కృపా సాగర్, ప్రధాన కార్యదర్శి జప శ్రవణ్ రెడి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్, నాయకులు సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్): నేడు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నందున ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్ని శాఖల మంత్రులు హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని పిలుపునిచ్చారు. జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గ్రామ శాఖ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్రంలో మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తేవడానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గోడిషాల పరమేష్, చిరంజీవి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతికుమార్

-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్): ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రజ లు తమ సమస్యలపై నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి సంప్రదించాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన హింసాత్మక ఘటనలకు ప్రేరేపించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా యువత గంజాయి గుడుంబా లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడిన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన 100 కి కాల్ చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం మీకు అందుబాటులో ఉంటారని అన్నారు.

## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ అందజేత



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కెప్టెన్ దంపతులకు అరుదైన గౌరవం

- విశాఖ శ్రీ శారదా పీఠ చాతర్మాస్య దీక్ష ఉత్సవాలకు ఆహ్వానం
- ఆహ్వాన పత్రికను అందజేసిన నందేంద్ర సరస్వతి స్వామి



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్): హైదరాబాద్ శేర్లింగంపల్లి పరిధిలోని చందా నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖపట్నం శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో జూలై 10 నుండి సెప్టెంబర్ 7 వరకు జరిగే చాతుర్మాస్య దీక్ష ఉత్సవాల ఆహ్వానాన్ని.. శారదాపీఠ ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మాజీ ఎంపీ లక్ష్మీకాంతరావు సరోజినీ దేవి దంపతులకు అందజేశారు. కెప్టెన్ దంపతులను హైదరాబాదులోని వారి నివాసంలో గురువారం స్వామివారు కలుసుకున్నారు. తమ నివాసానికి వచ్చిన స్వామివారికి కెప్టెన్ దంపతులు ఘనస్వాగతం పలికారు. మాజీ ఎంపీ కెప్టెన్ తో పాటు మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ దంపతులను చాతుర్మాస్య దీక్ష ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను స్వామివారు అందజేశారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు కెప్టెన్ దంపతులను ఆశీర్వదించారు.

## చల్ల హరిశంకర్‌కు సన్మానం

కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్): జ్యోతిబాపూలే సర్కస్ గ్రౌండ్లో లెజెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చల్ల హరి శంకర్ ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. లెజెండ్స్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ రవీందర్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) : హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. 29 మంది లబ్ధిదారులకు 8 లక్షల 35000 రూపాయ ల విలువైన ఎమ్మెల్యే అందించారు. సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండాలన్న బాధ్యతతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం పట్ల మా వంతు కర్తవ్యం నిర్వర్తించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందే శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ లు ముత్యంరాజు తిరుమల్ రెడ్డి యాదగిరి కుమార్ కొంద్ర నరేష్ అనిల్ పూర్ణచందర్ కుమారస్వామి తాళ్లపల్లి శ్రీనివాస్ ప్రతాప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో 170 సీట్లు ఖాళీ



జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్): హుజరాబాద్‌లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. మొత్తం 200 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం 30 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 170 సీట్లు అందుబా టులో ఉన్నాయని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ గురువారం ఒక ప్రతిక ప్రకటనలో తెలియ జేశారు.ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బీసీ విద్యార్థులకు 20 సీట్లు, ఓసీ విద్యార్థులకు 3 సీట్లు కేటా యించబడ్డాయి.అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొ ని, నాణ్యమైన వసతి సౌకర్యా లతో కూడిన విద్యను పొందా లని ఆయన పిలుపునిచ్చారు.అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థుల సంక్షేమం ఈ వసతి గృహం విద్యార్థులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, వారి చదువుకు మరియు వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోంది.హాస్టల్‌లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా వేడి నీటిని పొందవచ్చు. పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటి పండ్ల ను అందిస్తున్నారు. అంతే కాకుండా, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్ అందిస్తున్నామని వసతి గృహం సంక్షేమ అధికారి తెలిపారు.ఆధునిక విద్యకు అవసరమైన కంప్యూటర్ సౌకర్యం వసతి గృహంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, పరిశోధనలు మరియు ఆన్‌లైన్ తరగతుల కోసం దీనిని ఉపయోగించు కోవచ్చు. విజ్ఞానాన్ని పెంపొం దించుకో వడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందు బాటులో ఉంచబడ్డాయి. పరిశుభ్రమైన తాగునీటి కోసం మినరల్ వాటర్ సౌకర్యం కూడా కల్పించారు.వీటన్నిటితో పాటు, విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం. ఇది విద్యార్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, వారికి స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఆసక్తి గల విద్యార్థులు తక్షణమే వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్‌ను 9603880421 నంబర్‌కు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని, భవిష్యత్తునుతీర్చిదిద్దుకోవడానికి ఇది ఒక చక్కటి వేదిక అని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుమన్ పునరుద్ఘాటించారు.

## నృత్య ప్రదర్శనలో న్యూ మిలీనియం విద్యార్థిని ప్రతిభ





జమ్మికుంట, జూలై 3 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న మేకప్ సరయు నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న సరయు రాష్ట్రస్థాయి హిందూ ప్రచార వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో నిర్వహించిన నృత్య పోటీలలో తన సత్తాను చాటి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థాయిలో బహుమతి సాధించడం అభివృద్ధి చేయమని వారు తెలిపారు. ఇటు చదువులోనూ ఎప్పుడూ ముందు వరుసలో ఉండే సరయు తనకు చిన్నప్పటినుండి అలనాటి ప్రాచీన కలయినటువంటి కూచిపూడి నాట్యాన్ని పట్టణంలోని జోషిక నాట్య కళాక్షేత్రం గురువు బాధెల స్వప్న వద్ద నేర్చుకొని రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావడం శుభసూచకమని భవిష్యత్తులో ఆ బాలిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమెలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి ఆమెను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి విశ్వనాథరెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఖర్గే బహిరంగ సభకు కలసి కట్టుగా తరలి వెళ్దాం

-సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్)

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళాలని సుడా చైర్మన్ పిలుపునిచ్చారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి సెల్స్ అధ్యక్షులు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, హాజరయ్యారు..ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులమంతా కలిసి కట్టుగా ఈ బహిరంగ సభకు తరలి వెళ్ళాలని బహిరంగ సభలో నాయకులు ఇచ్చిన సందేశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు.అందరం ఎవరికి వారు ఏర్పాట్లు చేసుకున్నా అందరం కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండే తరలి వెళ్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి,పంజాల స్వామి గౌడ్,మూల జైపాల్,కల్వల రాంచందర్,ఎండి చాంద్, నేహాల్,రమణారెడ్డి,మేకల నర్సయ్య,దండి రవీందర్,వరాల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు

రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఇవిఎంలపై అనుమానాలు ఉన్నాయి

కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై పునరాలోచించాలి. ఎన్నికల సంఘం పిలుపు మేరకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలు, ఓటర్ లిస్టుల విషయంలో చర్చ జరిగింది. 2024 ఎన్నికలకు సంబంధించి అనుమానాల నివృత్తిపై సమావేశం నిర్వహించాం. 2024 ఎన్నికల్లో ఈవీఎంల తీరుపై అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాలని కోరాం. ఈవీఎంలకు, వీవీప్యాట్‌లను కంపారిజన్ చేయమని అడిగాం. బ్యాటరీ చార్జింగ్ విషయంలో కూడా మా అనుమానాలను అడిగాం. పోలింగ్ మొదలైనప్పటి నుంచి చివరి వరకు బ్యాటరీ చార్జింగ్‌లో మార్పులను కూడా ప్రశ్నించాం. సాయంత్రం 6 తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయి. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై విచారణ అడిగాం. వీవీప్యాట్‌ల విషయంలో కౌంటింగ్ చేయడానికి వీలులేదని ఎన్నికల సంఘం నిర్బంధంగా చెబుతోంది. బ్యాటరీ చార్జింగ్ విషయంలో రీఛార్జిబుల్ బ్యాటరీలు అని చెప్పారు. ఎక్కువ శాతం పెరిగిన ఓట్లపై పరిశీలిస్తామని ఎన్నికల అధికారులు చెప్పారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ సంఖ్య గణనీయంగా పెరిగింది. రాయచోటి నియోజకవర్గంలో ఓట్ల సంఖ్య పెరిగింది. ఓటర్స్ డేటా తెప్పించి చూస్తామని చెప్పారు. బీహార్లో లాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. ఆంధ్రప్రదేశ్‌లో చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఒప్పుకుంది. ఈవీఎంలపై టెక్నికల్ డౌట్స్ ఉన్నాయని ఆధారాలతో అడిగాం. హిందూ పూర్‌లో పోలింగ్ బూతుల వివరాలతో సహా కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించాం. క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. ఓడిపోయామని ఈవీఎంలపై నేపం చూపెట్టలేదు. ప్రాక్టికల్‌గా మా వద్ద ఉన్న ఆధారాలను కేంద్ర ఎన్నికల సంఘం ముందు పెట్టాం. వైసీపీకి పార్లమెంట్లో 472 ఓట్లు వస్తే.. అసెంబ్లీలో ఒక ఓటు మాత్రమే వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్లో ఒక ఓటు వస్తే.. అసెంబ్లీకి 464 ఓట్లు వచ్చాయి. టీడీపీకి పార్లమెంట్లో 8 ఓట్లు వస్తే.. అసెంబ్లీకి 95 ఓట్లు వచ్చాయి. ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. పార్లమెంటుకు అసెంబ్లీకి ఓటింగ్ ప్యాటర్న్లో చాలా వ్యత్యాసం వచ్చింది. ప్రపంచంలో ఉన్న అభివృద్ధి దేశాల్లో యూఎస్, జర్మనీ, యూరప్ లాంటి దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయి . భారతదేశంలో కూడా పునరాలోచించాలని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

మృతి చెందగా సుమారు 14 మంది గాయపడ్డారు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో వాహనంలో క్లబ్ ముందు నుంచి వెళ్లిన కొందరు అక్కడున్న జనాలపై కాల్పులు జరిపి పారిపోయారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్టు చికాగో పోలీసులు ధ్రువీకరించారు. సుమారు 25 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు, మరో ఇద్దరు యువతులు మృతి చెందినట్టు తెలిపారు. గాయపడ్డ వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అన్నారు. అనుమానితుల సమాచారం తెలిసిన వారు వెంటనే తమను సంప్రదించాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక కాల్పులకు కారణమేంటో కూడా ఇంకా తెలియరాలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు ఘటనాస్థలం సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనాల ఆధారంగా ఘటన మూలాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక నైట్‌లైఫ్‌కు ప్రసిద్ధి గాంచిన రివర్ నార్త్ ప్రాంతంలో తాజా కాల్పుల ఘటన కలకలానికి దారి తీసింది. నగరంలో పెరుగుతున్న గన్ కల్చర్‌పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## పైరసీపై కఠిన చర్యలు

పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడిరచారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ□`లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర



**శ్రీనగర్, (నినాదం):**అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరంద్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్ట్యా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

# అసమర్ధ ప్రభుత్వం

ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,316 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడిరచారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ దం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుం టోందన్నారు. స్థానిక ఎన్నికలు జరపలేకపోయిన కారణంగా ఆర్థిక సంఘం నిధులు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా సమర్థంగా పంపిణీ చేయలేక రైతులను ఇబ్బందుల్లో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా గత 10 ఏళ్లలో రూ.12.5 లక్షల కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఖర్చు చేసిందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణలో మూతబడ్డ రామగుండం ఫెర్టిలైజర్ ప్లాంట్‌ను రూ.6,338 కోట్లతో పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించిందన్నారు. ఇవన్నీ మోడీ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంపి డికె అరుణ అన్నారు.

### 875 అడుగులకు చేరిన శ్రీశైలం జలాశయం నీటిమట్టం



**శ్రీశైలం, (నినాదం):**శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 63,150 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయంలో చేరుతుండగా.. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 27,830 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 875.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 166.31 టీఎంసీలుగా ఉంది.

# బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి - రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి - మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించరాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్‌ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి– బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేదంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడిరచారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.



## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం గంజాయి పండిరచే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జైలుకు తరలించారు.

## ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

**రాయచోటి, (నినాదం):** అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు.ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడిరచారు.'రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడిరచారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనే దానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోరనడానికి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే చేశారా? లేదా? అనేది విచారణలో తేలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది' అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

## వారసుడి ఎంపిక అంతా దలైలామా ఇష్టమే

**న్యూఢిల్లీ, (నినాదం):**15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టంచేసింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈమేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ మాత్రమే చేస్తుంది. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనది' అని రిజిజు పేర్కొన్నారు. దలైలామా 90వ పుట్టిన రోజు కార్యక్రమాలు బుధవారం హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల సుగ్లాగ్ ఖాంగ్ ఆలయంలో ప్రారంభమయ్యాయి. దీనికి భారత్ తరఫున కిరణ్ రిజిజు, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు లల్లన్ సింగ్‌లు హాజరుకానున్నారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని బుధవారం దలైలామా సోషల్ మీడియాలో పోస్టు ద్వారా తెలిపారు. భవిష్యత్తు గురువును గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే చైనా దీనిపై స్పందించింది. తర్వాత దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర ఉండాల్సిందేనని డిమాండ్ చేసింది. వారసుడి గుర్తింపు కార్యక్రమాన్ని చైనా విధానాలను అనుసరించి నిర్వహించాలని పేర్కొంది. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి భారత్‌లోని ధర్మశాలలో దలైలామా ఆశ్రయం పొందుతున్నారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే దలైలామాను వారసుడిగా ఎంపిక చేయాలని బీజింగ్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తుంది. చైనా ఎత్తుగడలను గమనించిన దలైలామా వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ తమదేనని తేల్చిచెప్పారు.

## చేపల వేటలో విషాదం

**అనకాపల్లి, (నినాదం):** చేపల వేట విషాదం మిగిల్చింది. భారీ చేప ఒకటి యువకుడిని లాక్కెళ్లింది. దీంతో అతడి కోసం గాలించినా లాభం లేకుండా పోయింది. నసముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఆ యువకుడు భారీ చేపను చేజిక్కించుకునే యత్నంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన చోడపల్లి యర్రయ్య (26).. ఆయన తమ్ముడు కొర్లయ్య, వాసుపల్లి యల్లాజి, గనగళ్ల అప్పలరాజులు బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపలవేటకు వెళ్లారు. తీరానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. గేలానికి సుమారు 100 కిలోల బరువుండే కొమ్ముకోనాం చేప చిక్కింది. దాన్ని యర్రయ్య తాడుతో బోటులోకి లాగే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో చేప యర్రయ్యను బలంగా నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. కళ్ల ముందే యర్రయ్య గల్లంతు కావడంతో కన్నీటిపర్యంతమైన ఆయన సోదరుడు కొర్లయ్య గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు పడవల్లో సాయంత్రం వరకు గాలించినా యువకుడి ఆచూకీ తెలియరాలేదు. దీంతో పూడిమడక గ్రామంలో విషాదం నెలకొంది. తల్లి కోదండమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

### బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

**ఇండోనేసియా:**22 వాహనాలు, 14 ట్రక్కులను అది మోసుకెళ్తున్నట్లు తెలిసింది. తూర్పు జావాలోని కెటాపాంగ్ పోర్టు నుంచి బయలుదేరిన అరగంటకే ఈ ప్రమాదం జరిగింది. 50 కిలోమీటర్ల దూరంలోని గిలిమనుక్ పోర్టుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

### అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

చేజర్లలో రూ.1.20కోట్లతో గ్రామ కొలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సంగం బ్యారేజీ పనులని కట్ అండ్ పేస్ట్ లా చేశారని విమర్శించారు. ఇప్పుడు రూ.73 కోట్లతో సంగం బ్యారేజిపై రోడ్ నిర్మాణం చేపట్టి ముంబై హైవేకి కనెక్ట్ చేయబోతున్నామని తెలిపారు. చేజర్లలో రూ.2కోట్లతో చెన్న కేశవ స్వామి ఆలయం పునఃనిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంథని టౌన్ జూలై 03 (నినాదం న్యూస్)** మంథని పట్టణంలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గురువారం బోయినిపేట లక్ష్మీ దేవి ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకు న్నారు. ముదిరాజ్ సంఘం కుల పెద్దలుగా అట్టెం రాజు, సుంకరి జగదీశ్వర్, పోతరవేణి నడిపి రాజు లను ఎన్నుకున్నారు. అకౌంటెంట్ గా రాచకొండ రాజేందర్,రికార్డు అసిస్టెంట్ గా జడిగల రాము లను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు ఘనం గా శాలువాలతో సన్మానించి అభినందించారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు హామీ ఇచ్చారు.

## ఎంసీపీఎఫ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**మంథని టౌన్ జూలై 03 (నినాదం న్యూస్):** భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా గురువారం ఎంసీపీఎఫ్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని మాతా శిశు హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఐతు ఎలిషా, అధ్యక్షులు ఐతు డేవిడ్, ఉపాధ్యక్షులు దైవ కృపాకర్, ఎగ్జీ క్యూటీ మెంబర్స్ సిహెచ్ సుదర్శన్, మంథని నవీన్, పాస్టర్ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా, నీటి వనరుల గణనపై శిక్షణ



**మంచిర్యాల ప్రతినిధి, జులై 3 (నినాదం న్యూస్):** 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మండల ప్రణాళిక, గణాంక అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల ప్రణాళిక, గణాంక అధికారులకు ఏర్పాటు చేసిన నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా ఉద్యానవన-పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మొబైల్ యాప్ ద్వారా గణన చేసే విధానంపై అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని నీటి వనరులను గ్రామాల వారిగా, వనరుల వారిగా గణన చేసేందుకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ఉప గణాంక అధికారి ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### -కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జూలై 3 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్ తో కలిసి సందర్శించి వంటశాల, నిత్యవసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమ పద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలన్నారు.

## క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, జూలై 03(నినాదం):** క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రోహిణి ఫౌండేషన్ ద్వారా 10 గ్రామాలలో పర్యటించి 2 వేల కు పైగా ప్రజలను క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని అన్నారు.ప్రజల అలవాట్ల ఆధారంగా పరీక్షలు నిర్వహించి 104 మందికి క్యాన్సర్ గుర్తించామని, వీరిలో 90 మంది స్టేజి 3,స్టేజి 4 దశలో ఉన్నారని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,క్యాన్సర్ వల్నరబుల్ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయాలని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ రంగంలోని క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులతో కోఆర్డినేట్ చేసుకుంటూ క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని అన్నారు.క్యాన్సర్ కేసులు గుర్తించిన రోగులకు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, సరైన చికిత్స తీసుకుంటూ అలవాట్లు మార్చుకుంటే నయం చేయవచ్చని భరోసా కల్పించాలని అన్నారు. కొత్త క్యాన్సర్ కేసులు రాకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 8 లక్షల జనాభా ఉందని,5 వేల వరకు క్యాన్సర్ కేసులు ఉండే ఆస్కారం ఉంటుందని,వీరికి ఎటువంటి చికిత్స అందించాలి, గుర్తింపు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు నమోదు చేయాలి

- పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య
- బిఎల్ఓలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి



**సుల్తానాబాద్, జూలై 03(నినాదం న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు గా నమోదు చేయాలని,బి ఎల్ ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య పిలుపునిచ్చారు. గురువారం సుల్తానాబా ద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో తహసిల్దార్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో బి ఎల్ వో లకుమాస్టర్ ట్రైనర్స్ మునిందర్,లచ్చయ్య రెం డు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలమేరకు మండలంలోని బిఎల్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ముఖ్యం గా గ్రామాల్లో 18 సంవత్స రాలు నిండినప్రతి ఒక్కరికిఓటరు నమోదు చేయాలని, అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నా రు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్ల ను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూ త్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసిల్దార్ రాకేష్, ఆర్ ఐ లు వినోద్, కట్ల సమ్మయ్య తో పాటు రెవె న్యూ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ కమిటీల ఏర్పాటు



**మంథని టౌన్ జూలై 03 ( నినాదం న్యూస్):** మంథని పట్టణంలో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో రాష్ట్ర శాఖ సూచన మేరకు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ గురువారం పట్టణ కమిటీలను ఏర్పాటు చేశారు. పట్టణ ఉపాధ్యక్షులుగా ఆకుల అరుణ్, దాసరి శ్రావణ్, బొల్లంపల్లి లక్ష్మణ్, శ్రీరామోజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సామల అశోక్, ఎడ్ల సాగర్, కార్యదర్శులుగా పార్వతీ విష్ణు, మాచిడి శ్రీధర్, వేల్పుల సత్యం, దూడపాక రోజా, కోశాధికారిగా వోడ్నాల శ్రీనివాస్, లను నియమించారు. నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రభట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. నిస్వార్థంతో, నిజాయితీతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి ప్రతి కమిటీ సభ్యుడికి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీవిజయ బావుటా ఎగురవేయాలన్నారు.

## పోచమ్మ ఆలయంలో శుభ్రత కార్యక్రమం చేపట్టిన బిజెపి నేతలు



**గోదావరిఖని జులై 03 (నినాదం న్యూస్):** ఎన్టీపీసీ తెలంగాణ పవర్ ప్లాంట్ పరిధిలోని పోచమ్మ ఆలయం వద్ద ఈరోజు రామగుండం బిజెపి నేతలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాఢ మాసం ఆరంభం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి రావలసిన నేపథ్యంలో ఆలయం చుట్టుపక్కల పరిశుభ్రత లేదన్న విషయం గమనించిన బిజెపి ఎన్టీపీసీ మండల శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి గారు ముఖ్య అతిథిగా హాజరై ఆలయ పరిసరాలను స్వయంగా శుభ్రం చేయడంలో పాల్గొన్నారు. బిజెపి కార్యకర్తలు, స్థానికులు కూడా స్ఫూర్తిగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ "ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే దేవాలయాలు శుభ్రంగా ఉండటం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా ఉండే ఇలాంటి ప్రదేశాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఎన్టీపీసీ బిజెపి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ బిజెపి సీనియర్ నాయకుడలు తోట కుమారస్వామి ,సిలువేరు ఆంజి, కుందుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి ,ఈదునూరి శ్రీకాంత్,మంథని సంపత్,అల్లనేరడి సంతోష్,దేవేందర్, అంజయ్య, బూత్పూరి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో కూడా ప్లాస్టిక్ ను నిషేధించాలి



**పెద్దపల్లి, జూలై 03(నినాదం)** ఈరోజు నుంచి కోర్టులో కూడా ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ ఈ సందర్భంగా కోర్టుకు వస్తున్న అడ్వకేట్స్ గాని, స్టాఫ్స్ గాని, పబ్లిక్ గాని ఎవరైతే కోర్టు వస్తున్నారో వాళ్ళ అవసరాల నిమిత్తం ప్లాస్టిక్ క్యారీ చేస్తే మాత్రం కోర్టు లోపలికి అనుమతించడం జరగదని అన్నారు. కాబట్టి ఈ విషయం గుర్తుంచుకొని ప్లాస్టిక్ కవర్స్ బదులు క్లాత్ బ్యాగ్స్ కానీ జ్యూట్ బ్యాగులు తీసుకొని కోర్టుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈరోజు నుంచి కోర్టుకు ఎవరైనా ప్లాస్టిక్ బ్యాగ్ తో వస్తే వారిని కోర్టు లోపలికి అనుమతించమని, ఎందుకంటే ప్లాస్టిక్ వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నామో అలాగే పశువులకు కూడా ప్లాస్టిక్ వల్ల అంత ఇబ్బంది అవుతుందని మనం అందరం చూస్తూనే ఉన్నామన్నారు. రోడ్లపై పడవేసిన ప్లాస్టిక్ బాటిల్స్ కానీ యండి ప్లాస్టిక్ కవర్స్ కానీయండి తిని చాలా ఇబ్బంది పడి చనిపోయిన సందర్భాలను మనం చూస్తూనే ఉన్నామన్నారు. పర్యా వరణాన్ని మనం ఎలాగైతే కాపాడుకుంటు న్నామో అలాగే ప్లాస్టిక్ కూడా బ్యాన్ చేసుకొని పేపర్ బ్యాగ్స్ గాని, కవర్ బ్యాగ్స్ గాని వాడుకోవాలని ఈ సందర్భంగా అందరినీ కోరారు. అలాగే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కే.స్వప్న రాణి, సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, పెద్దపల్లి , శ్రీ లక్ష్మి భాస్కర్, కోటగిరి శ్రీనివాస్ అధ్యక్ష కార్యదర్శులు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు



**ఆసిఫాబాద్,జులై 3 (నినాదం న్యూస్):** రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని ఎస్. కె. మస్తాన్ విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి స్టాకు, రిజిస్టర్, గోదాము, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, యూరియా, డి.ఎ.పి., ఇతర మందులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం మాత్రమే విక్రయించాలని తెలిపారు. ప్రతిరోజు స్టాకు వివరాలను సమర్పించాలని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డి.ఎ.పి. కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, రైతుల వద్ద నుండి ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ,నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటి, తహసిల్దార్ భూమేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ దందా కోసం ప్రజాధనం వృధా

- రూ.300కోట్లతో నిర్మించే రింగ్‌రోడ్‌తో ప్రజలకు ఉపయోగం లేదు
- గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనే రింగ్‌రోడ్డుతో ప్రయోజనం ఏంటో చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జూలై 3 (నినాదం న్యూస్):** రియల్ ఎస్టేట్ ఎస్టేట్ దందా నడిపించడానికే మంథని ఎమ్మెల్యే రింగ్ రోడ్ పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో రెండు రోజుల క్రితం రింగ్ రోడ్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేసిన స్థలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూచిరాజ్‌పల్లి సమీపంలో మంథనికి చెందిన సీఎల్ రాజంకు సంబంధించిన భూమి రియల్ ఎస్టేట్‌లో మంత్రి సోదరుడి వాటా ఉందని, ఈ రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహించేందుకే మంథని ఎమ్మెల్యే రింగ్ రోడ్‌ను తీసుకువచ్చారని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. రూ.300కోట్లతో చేపట్టే ఈ రింగ్ రోడ్‌తో మంథని ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదని, దీని ద్వారా మంథనికి నష్టమే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోందని, నియోజకవర్గంలో 38కిలోమీటర్ల మేర నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ హైవే ద్వారా గోదావరి నది అవతలి నుంచి అడవిశ్రీరాంపూర్ దాకా వెళ్లే అవకాశం ఉందన్నారు.అయితే ఈ హైవేలో నాలుగు చోట్ల ఇంటర్ చేంజ్‌లు వస్తున్నాయని, అడవిశ్రీరాంపూర్, బేగంపేట, పుట్టపాక, పోతారంలో ఇంటర్ చేంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ క్రమంలో రింగ్ రోడ్‌తోప్రయోజనం ఏంటని ఆలోచన చేయాలన్నారు. హైవే నిర్మాణం జరిగితే పెద్దపల్లి నుంచి వచ్చే వాళ్లు హైవేద్వారా గోదావరినది అవతలికి వెళ్లే అవకాశాలు ఉన్నాయని, రింగ్ రోడ్డు మాత్రం శివ్వారం వరకు మాత్రమే ఉంటుందని, మళ్లీ చెన్నూర్‌లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే 20నుంచి30కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని వివరించారు. కేవలం తమ్ముడి రియల్ ఎస్టేట్ దందా కోసమే ప్రభుత్వ, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే మంథనిలో వ్యాపారాలు సాగడం లేదని బాధపడుతున్న క్రమంలో వచ్చే ఒక్కరిద్దరు కూడా రాకుండా పోతారని ఆయన తెలిపారు. రింగ్ రోడ్ పేరుతో రైతుల నుంచి భూములు లాక్కుంటారని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతుల నుంచి భూములు ఎలా గుంజుకున్నారో అదే రీతిలో ఇక్కడ కూడా జరుగుతుందని ఆయన అన్నారు. ఒకవైపు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతుంటే పక్కనే రింగ్ రోడ్డు నిర్మాణం ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని కనీసం ప్రజలకు వివరించడం లేదన్నారు. రింగ్ రోడ్ పేరుతో వృధా చేసే రూ.300కోట్లతో మంథనిని అద్భుతంగా తీర్చిదిద్దుకోవచ్చని, తద్వరా మంథనికి మరింత వెలుగులు వస్తాయన్నారు. కూచిరాజ్‌పల్లి నుంచి బస్‌డిపో మీదుగా రింగ్ రోడ్డు నిర్మించే అవకాశం ఉందని, తద్వార గొల్లగూడెం, బోయిన్‌పేట అభివృద్ధిలోకి వస్తాయన్నారు. కేవలం రూ.100కోట్లతో ఇంటర్నల్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే సరిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 50ఏండ్ల క్రితం నిర్మించిన అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, అక్కడ మరో బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలు సులభతరం అవుతాయని, మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఉన్నా కేవలం సీఎల్ రాజం రియల్ ఎస్టేట్ భూముల కోసమే రింగ్ రోడ్ తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. మేధావులైన మంథని ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని మన కళ్ల ముందే రూ.300కోట్లు ప్రజాధనం వృధా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రహించాలన్నారు. అభివృద్ధి పనుల పేరుతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచన లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులపై నిలదీయాలని, సమాజానికి నాలుగో స్థంభమైన పత్రికలు సైతం ఇలాంటి విషయాలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేపటి భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని అన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అడ్డుకోవడం లేదని కేవలం ప్రజలకు ఉపయోగపడే రీతిలో అబివృద్ధి చేయాలనే ఆకాంక్ష మాత్రమేనని అన్నారు.

## గోశాల నుంచి గోవులను ఇప్పించి న్యాయం చేయండి

- కోనారావుపేట రైతుల ఆవేదన





**సుల్తానాబాద్, జూలై 03 (నినాదం న్యూస్):** ధర్మశాస్త్ర గోశాల నుండి తమ గోవులను ఇప్పించి తమకు న్యాయం చేయాలని జూలపల్లి మండలం కోనరావుపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గు రువారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ధర్మ శాస్త్ర గోశాలలో వారు మాట్లాడుతూ, పెద్దపల్లి జి ల్లా జూలపల్లి మండలం కోనారావు పేట గ్రామానికి చెందిన రైతులమని,వ్యవసాయ పనులు ప్రారం భం కావడంతో దున్నడానికి ఎద్దులు లేక పోవడం తో ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మార్కెట్ కు జూన్ 3న వెల్లి మార్కె ట్లో 8 లక్ష ల 50వేల రూపాయల విలువచేసే 17 ఎద్దులను కొనుగోలు చేసి తిరిగి మా యొక్క గ్రామానికి వస్తుండగా ఐబి తాండూర్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు మా యొక్క వ్యాన్ ను పట్టుకొని సుల్తానాబాద్ ధర్మశాస్త్ర గోశాలకు తరలించారని పేర్కొన్నారు. మరుసటి రోజు పది మంది రైతులం గోవు లను కొనుగోలు చేసిన రసీదులను పట్టుకొని బెల్లం పల్లి కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ తీసుకొని వచ్చి గోశాలకు వెళితే గోశాలలో మాయొక్క 17 ఎద్దులకు గాను 10ఎద్దులే ఉన్నాయని, గోశాల యజమాని మేము వచ్చామని తెలుసుకొని తప్పించుకొని తిరుగుతున్నాడని పేర్కొన్నారు. గ త నెల రోజుల నుండి తిండి తిప్పలు లేకుండా మే ము తిరుగుతున్న కూడా గోశాల యజమాని మా యొక్క ఎద్దులను మాకు అప్పగించక పోవడంతో తిండి తిప్పలుమానేసిసుల్తానాబాద్ లోనే ఉంటు న్నామని ఇప్పటికైనా సుల్తానాబాద్ గోశాలలో జరుగుతున్నఅవినీతిఅక్రమాలపై విచారణ జరిపించి గోషాలయజమాని సూర్యం పై చర్యలు తీసుకొని మా యొక్క 17 ఎద్దులను మాకు ఇప్పించి నా కు న్యాయం చేయాలని బాధితులు తిరుపతి సిం గిరెడ్డి రాజిరెడ్డి, దోచుకుంట్ల రాజేశ్వర్ రెడ్డి, మల్లా రపు దుర్గయ్య, కాంపల్లి అంజయ్య, కాంపల్లి కిర ణ్, మల్లారపు మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జి ల్లా కలెక్టర్ తో పాటు పోలీసు ఉన్నతాధికారుల ను వేడుకుంటున్నారు.

## రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు



**మంథని జూలై 3 (నినాదం న్యూస్):** రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

### -విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట



**మంచిర్యాల ప్రతినిధి జులై 3(నినాదం న్యూస్):** విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ర్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందిం చాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించాలని పేర్కొన్నారు.

# ఖమ్మం నగరానికి ధీటుగా
# మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

**పాలేరు నియోజకవర్గానికి రూ.1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు**

**రూ.5.5 కోట్లతో జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, జూలై3 (నినాదం) :** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండాలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా లో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండాలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి లో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో రూ . 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, తాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, రూ .50 లక్షలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.గత 18 నెలల కాలంలో ధర్మతండా లోరూ 22 లక్షలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, రూ 20 లక్షలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా లోరూ 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, రూ .4 లక్షలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడి భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటు లోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు..

**నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, జూలై 3(నినాదం) :** అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, గురువారం రఘునాథ పాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్య టించి ఎస్సీ కాలని నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి. పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గ త సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు మాట్లాడుతూ తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నా మని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందిం చాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకో వాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం జర భద్రం..

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**జడ్పీహెచ్ఎస్, ఎస్సీ, బీసీ హాస్టల్లు, నర్సరీని తనిఖీ చేసిన కమిషనర్**



**సుల్తానాబాద్, జులై 3 (నినాదం న్యూస్) :** మున్సిపల్ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పిలుపు నిచ్చారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర స్కూల్, ఎస్సీ, బీసీ హాస్టల్‌లను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మెయిన్ రోడ్డు, వార్డులలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి వర్షపు నీరు నిల్వకుండా బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా పేరుకుపోయిన మట్టిని తొలగించారు. నర్సరీని పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులతో పాటు మెయిన్ రోడ్ వెంబడి మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి వర్షాకాలంలో మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణకు కావలసిన తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, సెక్షన్ ఇంచార్జి రాజు, వార్డు ఆఫీసర్ రమేష్, శ్రావణ్‌కుమార్, నాగరాజులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై పూర్తి వివరాలు ఇవ్వాలి

**ప్రాజెక్టుల వారీగా వివరాలు కోరిన కమిషనర్**



**కరీంనగర్, జులై 3 (నినాదం న్యూస్) :** కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌లో పనులు పూర్తైనవి. కొనసాగుతున్న అభివృ ద్ధి పనులపై ప్రాజెక్టుల వారిగా పూర్తి వివరాలను అధికారులు అం దించాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ విభాగం అధికారు లతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన 34 ప్రాజెక్టుల పనుల వారి గా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనులు పూర్తిచేసిన ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రస్తుతం అభివృద్ధిస్తాయిలో ఉన్న ప్రాజెక్టు ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు సూచనలు చేసి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిష నర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ప్రస్తుతం కొనసాగుతున్న డిజిటల్ లైబ్రరీ భవనం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కం టోల్ భవనం, బాలసధనం భవనంతో పాటు పలు అభివృద్ధి పనుల ను వేగవంతం గా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని కోరారు. పూర్తైన ప్రాజెక్టుల పనుల్లో ఏమైన సమస్యలు ఉంటే వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిం చాలని కోరారు. ఈ సమావేశంలో ఈఈలు యాదగిరి, సంజీవ్‌కుమార్, డీఈలు లచ్చిరెడ్డి ఓంప్రకాష్, అయూబ్ ఖాన్, ఏఈలు సతీష్, గట్టు స్వామీ తదితరులు పాల్గొన్నారు.

N NADAM CINEMA

## రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం

**బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల**



యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణాసురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రేమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న 'రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.



కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై

## ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

**'తేరే ఇష్క్ మే' గురించి కృతి సనన్**

ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు సర్. ఇది ఓ రోలర్ కోస్టర్ రైడ్‌లా వేగంగా పూర్తయిపోయింది' అని తెలిపింది. ఇది ధనుష్, కృతి సనన్ జంటగా నటిస్తున్న మొదటి సినిమా, అందుకే ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో మంచి క్యూరియాసిటీ నెలకొంది.

## పులిని వేటాడే బెబ్బులి..

**అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్**



పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏ.ఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే.

## విడుదలవుతున్న 'తమ్ముడు'

**మూవీ ప్రమోషన్లకు దూరంగా నితిన్**



రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు. సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు. దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు నితిన్. ఆ సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూసినా నితినే కనిపించాడు. కానీ ఆ సినిమా డిజిస్టార్ తో ఒక్కసారిగా డీలా పడిపోయాడు. ఇప్పుడు ప్రమోషన్లకు దూరంగా ఉండటానికి ఇదే కారణమంటున్నారు.

## హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే.. మైసా



ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళ్తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్థమవుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741